కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 30, ఏప్రిల్ 2026 | 16 పేజీలు





16లో

# పది ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల విజయ దుందుభి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: విద్యార్థులకు పటిష్ట మైన ప్రణాళికలను రూపొందిస్తూ వారిని సంచల నాత్మక విజయాలను నమోదు చేసే విధంగా ప్రోత్సా హం అందిస్తూ, వారి కలలను సహకారం చేస్తున్నా మని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.

# పది ఫలితాల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ

100 శాతం ఉత్తీర్ణత

16లో













## వరి ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి..

### తెలంగాణ రైతు సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్లో ఐకెపి, ప్యాక్స్, డీసీఎంఎస్, హాకా సంస్థల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొనుగోళ్ళు వేగవంతం చేయకపోవడం మూలంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామం లోని ఐకెపి వద్ద కొనుగోలు సెంటర్ ను సందర్శించి, కొనుగోళ్ల తీరు పరిశీలించారు. నిర్వాహకులు సెంటర్లో కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. టార్పాలిన్లు రైతులకు ఇవ్వకుండా, నీడ కోసం టెంట్లు వేయకుండా, మంచినీటి సౌకర్యం కల్పించకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. ధాన్యం కొనుగోళ్లలో అనేక కొర్రీలు పెడుతూ కొనుగోలు చేయడం లేదని, పక్షం రోజులుగా సెంటర్ లోనే ధాన్యం కాపలా ఉంటు న్నారు. తేమ పేరుతో కాటాలు వేయకపోవడం మూలంగా మబ్బులు వచ్చిన ప్పుడు ధాన్యాన్ని కుప్పలు పోస్తూ, ఆరబోస్తూ ప్రతినిత్యం ఇబ్బం ఇబ్బందు లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పారదర్శకత, అక్రమాలను అరికట్టేందుకు తెచ్చిన కొత్త విధానాలు జిపిఎస్ ట్రాకింగ్, రియల్ టైం డాటా ఎంట్రీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. కొత్త నిబంధనలతో కొనుగోళ్ళు మరింత ఆలస్యం చేస్తున్నాయన్నారు. కొనుగోలు సెంటర్లలో కుప్పలు తెప్పలుగా ధాన్యం రాశులు ఉన్నాయన్నారు. అకాల వర్షాలు వస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందనీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లారీలు, ట్రాక్టర్లు, బొలెరో వాహనాలకు జిపిఎస్ సిస్టం ఏర్పాటు కోసం మూడు వేల నుండి 5000 ఖర్చు అవుతుందని దీంతో వాటి యజమానులు జిపిఎస్ చేసుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు.ఎలాంటి ఆంక్షలు లేకుండా ట్రక్ షీట్, జిపిఎస్, ఆన్లైన్ విధానాలను తక్షణమే రద్దుచేసి పాత పద్ధతిలోనే ధాన్యం కొనుగోళ్ళు చేయాలన్నారు. నూతన విధానం తెచ్చి రైతులను ఇబ్బంది పెడుతున్న ప్రధాని మోడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ద్రోహులుగా మిగిలిపోతారని ధ్వజమెత్తారు. కౌలు రైతుల దయనీయ స్థితి పాలకులు అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు 100 సెంటర్ల లోపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రజా ప్రతినిధులు, పాలక పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారని సుమారు 14 కేంద్రాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు చేశారని, గత ఏడాదితో పోల్చుకుంటే చాలా తక్కువగా కొనుగోలు చేశారన్నారు. ఈ రబీ సీజన్లో సుమారు 3.70 లక్షల మెట్రిక్ టన్ల దిగుబడి వస్తుందని సివిల్ సప్లై అధికారులు అంచనా వేయగా ఇప్పటివరకు కేవలం పదివేల టన్నుల లోపే కొనుగోలు చేయడం చూస్తుంటే ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎంత నిరక్ష ్యంగా ఉందో అర్థమవుతుం దన్నారు. సెంటర్లలో కనీస సౌకర్యాలు కల్పించి, పాత పద్ధతిలోనే ఎలాంటి ఆంక్షలు లేకుండా, యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల జిల్లా కలెక్టరేట్ను, మంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు శీలం అశోక్, కాయిత లింగారెడ్డి, రైతు నాయకులు రాజిరెడ్డి, కస్తూరి రవి, బండి ఓదెలు, వరికల రాజేశ్వరరావు, సింగవేన కుమారస్వామి, సురేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## హుజురాబాద్ పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

### -- 98.48 ఉత్తీర్ణత

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:



బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో హుజురాబాద్ మండలం అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు అత్యుత్తమ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారని, మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థలు (జెడ్పిహెచ్ఎస్), రెసిడెన్షియల్) కలిపి మొత్తం 98.48 ఉత్తీర్ణత సాధించాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు (13), మొత్తం 291 మంది హాజరుకాగా, 283 మంది (97.25 ) ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలికలు 97.78 ఉత్తీర్ణతతో పైచేయి సాధించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు (4), ఇక్కడి విద్యార్థులు 100 ఉత్తీర్ణతతో రికార్డు సృష్టించారు. హాజరైన 235 మంది విద్యార్థులూ విజయం సాధించడం విశేషం.

**-- ప్రైవేట్ పాఠశాలల ఫలితాలు...**

మండలంలోని 11 ప్రైవేట్ పాఠశాలల నుండి 342 మంది విద్యార్థులు



పరీక్ష రాయగా, 340 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తంగా 99.42 ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ తెలిపారు.

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టెట్రా హెడ్రాన్ పాఠశాల విద్యార్థిని ఏ. సహస్ర 587 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. మండల ద్వితీయ స్థానం మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థి జి. రిషివర్ధన్ 583 మార్కులు సాధించి నిలిచారు. మండలంలో అత్యధిక మార్కులు పొందిన వారిలో 581 ఎం. నిహాల్ (మాంటిస్సోరి), జే. అర్జున్ తేజ 580 మార్కులు (వివేకవర్ధిని), సింధూశా 577 (టెట్రా హెడ్రాన్), జి. ప్రవళిక 576 మార్కులు (విజ్ఞాన్ హైస్కూల్), పి. నిహారిక 574 మార్కులు (కృష్ణవేణి హైస్కూల్), ఆయుషా మహిక్ 571 మార్కులు (ఆల్ఫోర్స్ హైస్కూల్ ), చైత్రనాగ 568 మార్కులు (కేరళ), వి. హర్షిత్ 562 మార్కులు (న్యూ శాతవాహన), భానుతేజ 555 మార్కులు (న్యూ కాకతీయ) విద్యార్థులు సాధించారు.

**-- ఎంఈఓ అభినందనలు...**

మండలంలో ఇంతటి ఉత్తమ ఫలితాలు రావడం గర్వకారణం అని, విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల కృషికి ఈ ఫలితాలే నిదర్శనం అని, విజయం సాధించిన విద్యార్థులకు, వారికి సహకరించిన తల్లిదండ్రులకు, ప్రధానోపాధ్యాయులకు నా అభినందనలు అని ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూల్ హవా

చిగురు మామిడి, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రోజున విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలం వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రభుత్వామోధిత పాఠశాలలకు చెందిన 295 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 292 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చిగురుమామిడి మండలంలో ఉత్తీర్ణత శాతం 99శాతం , అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు మండల విద్యాధికారి సిహెచ్ జయప్రద తెలిపారు. వారు మాట్లాడుతూ మండలంలోని ఇందుర్తి, రేకొండ, చిగురుమామిడి బొమ్మనపల్లి, నవాబుపేట, ముల్కనూర్, ముదిమాణిక్యం గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత



సాధించినట్లు వారు తెలిపారు. అలాగే సుందరగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 95శాతం , రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 90శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 100శాతం , అలాగే ముల్కనూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో 99 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థి అశ్వంత్ రెడ్డి 600 మార్కులకు గాను 562 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారని అన్నారు, ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మెహబి 543 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి శుభాకాంక్షలు తెలిపారు.

## పది ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పదో తరగతి ఫలితాల్లో ఎలగంధల్ మోడల్ స్కూల్ విద్యార్థులు కట్ల సహస్ర ,(571), కుల్ల సాత్విక్ (571 )మార్కులు సాధించారనీ స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.స్కూల్ టాపర్స్ ని,100శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈవో ఆనందం, ప్రిన్సిపల్ కొడిమ్యాల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పార్టీ పటిష్టతకు నూతన కార్యవర్గం పనిచేయాలి

### బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగేశ్వర్ రెడ్డి

మానకొండూర్/ ప్రభాతవార్త ::

మానకొండూర్ మండలంలో అన్నారం గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథులుగా బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నూతన మండల కార్యవర్గానికి ఆయన ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. మే12న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే హిందూ ఏక్తా యాత్రకు మండల పరిధిలోని గ్రామాల నుండి హిందూ బంధువులందరినీ అధిక సంఖ్యలో తరలివచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీ ్మపూర్ ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష ్మణచారి, జిల్లా గౌడ సెల్ కన్వీనర్ పూదరి రమణ, మండల నాయకులు శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, తాడూరి కిరణ్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు శీలం కుమార్, భాషబోయిన ప్రదీప్ యాదవ్, ఉపాధ్యక్షులు మీసా రమణయ్య, ఎదులాపూరం అశ్విన్ తేజ, పోచంపల్లి శ్రీనివాస్, కార్యదర్శులు మార్క సుమతి, కొల శ్రీనివాస్, బొంపెల్లి రమేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, బీజేవైఎం మండల అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్,మహిళ మోర్చా అధ్యక్షురాలు విజయ, కార్యవర్గ సభ్యులు, రాజగోపాల్ రెడ్డి,రాధారపు అనిల్, దేవేందర్, జంగిలి రాకేష్,దాడి ప్రవీణ్, పూసాల శంకర్,మాదాసు కుమార్,సాయవేణి సంపత్, మీస రాజేష్, శంకర్,పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..

మానకొండూర్/ ప్రభాతవార్త :

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యమని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలో బొంగోని కవితకృష్ణ, బొల్లం ఉమశ్రీనివాస్ దంపతుల నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కవ్వంపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పథకం సొంతింటి కలను సాకారం చేస్తున్నదని, అందుకే ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కొండపలకల సర్పంచ్ మాడ లక్షి ్మతిరుపతిరెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రాములు గౌడ్, పార్టీ నాయకులు తోట శ్రీనివాస్, గడ్డం మార్కండేయ,నాగరాజు, బండి సంపత్, బండి వీరయ్య, పింగళి రవీందర్ రెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

## మొక్కజొన్న కొనుగోళ్లు కేంద్రం ప్రారంభించిన విప్ విజయ రమణారావు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం కేంద్రంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేసే కొనుగోలు కేంద్రాన్ని అధికారులు స్థానిక నాయకులతో కలిసి బుధవారం ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రానికి ప్రారంభిస్తున్నామని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/ మద్దతు ధర నిర్ణయించిందన్నారు రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు రైతులు కొందరి మాటలకు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఇది రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు వర్షాకాలం పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందజేసిందని అలాగే రెండో విడత రైతు భరోసా రైతులకు బ్యాంకు అకౌంట్లో పడ్డాయని తెలిపారు గత ప్రభుత్వంలో 40 కిలోల బస్తాకు ఐదు నుండి పది కిలోలు కటింగ్ చేసిన కూడా పట్టించుకునే నాథుడే లేడని నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నానని రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా నేను ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నీటి సంఘం మాజీ చైర్మన్ కోట సత్యనారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ కనికి రెడ్డి సతీష్, సర్పంచులు పిట్టల రవికుమార్,తంగళ్ళ నరసింహారెడ్డి, గోలి లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్,ఉప సర్పంచ్లు గోపతి శ్రీలత ప్రవీణ్, రెడ్డి రజనీకాంత్, ఆలయ కమిటీ డైరెక్టర్ తీర్థాల రాజారాం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీర్థాల వీరయ్య చింతం కుమారస్వామి, వంగ రాయమల్లు,గడిగొప్పుల సంతోష్, వంగ రవీందర్,పిట్టల నర్సింగ్గం, కొండ్ర లక్ష్మణ్,గొర్ల శ్రీనివాస్, మార్క సతీష్,రాచర్ల రాకేష్, దూలం సదానందం, క్యాతం వెంకన్న, మీనుగు సంతోష్, రాచర్ల రమేష్,రేగుల సదానందం, బోడ కుంట రామచంద్రం,అనంశెట్టి కృష్ణ, రాచర్ల ఓదెలు, ఇందుర్తి శ్రీనివాస్, గడి గొప్పుల నరేష్ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

## తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్ల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:

59వ డివిజన్ పరిధిలోని గణేశ్ నగర్-1 అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే మరియు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 59వ డివిజన్ కార్పొరేటర్ బాలసాని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. చిన్నప్పటి నుంచే విద్య, శ్రద్ధ, క్రమశిక్షణ అలవాటు చేయడం ద్వారా మంచి పౌరులుగా ఎదుగుతారని సూచించారు.అంగన్వాడీ సూపర్వైజర్ సరస్వతి మేడమ్ మాట్లాడుతూ చిన్నారులలో మౌలిక నైపుణ్యాలను పెంపొందించడంలో ఈసీసీఈ



కార్యక్రమం ముఖ్యమని తెలిపారు. అంగన్వాడీ టీచర్ షబాన, హెల్పర్ మంగలు పిల్లలతో కలిసి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, హాజరైన తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పూర్తి చేసిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

# ఓదెలలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ఓదెల,ప్రభాతవార్త:



బీఆర్ఎస్వీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ,కళాశాల బంద్ కి పిలుపునివ్వగా బుధవారం పొత్కపల్లి పోలీసులు బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ ను ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి,పోస్ట్ కార్డు ఉద్యమం, కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేయడం, ఈరోజు కళాశాల బంద్ నేపథ్యంలో అర్ధరాత్రి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు ఎవరైనా స్వేచ్ఛగా తమ నిరసనలు తెలుపవచ్చు అన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు, మాటల వరకే పరిమితం అయ్యాయని అన్నారు ఇలాంటి అక్రమ అరెస్టుల ద్వారా ప్రజా వ్యతిరేకత నుండి ప్రభుత్వం తప్పించుకోలేదు విద్యార్థి విభాగం నుండి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్న అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వాన్ని ఎన్నో రోజులు నడపలేరు కావున ప్రభుత్వం ఇకనైనా మేల్కొని విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి 6 గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్,బిఆర్ఎస్వి నాయకులు యూత్ నాయకులు గద్దం అజయ్,భీమారి సృజన్ తదితరులు ఉన్నారు

# మండల టాపర్‌గా అజ్మా

## పది ఫలితాల్లో విజ్డమ్ విద్యాభారతి పాఠశాల ఘన విజయం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్డమ్ విద్యాభారతి విద్యాసంస్థలు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబర్చాయి. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన అజ్మా 573 మార్కులు సాధించి కొడిమ్యాల మండల స్థాయిలో మొదటి ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. అదేవిధంగా ఈ విద్యాసంస్థలో చదివిన మరో పది మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. జి. మేఘన 538, పి. వైష్ణవి 525, వి. యశ్విని 523, బి. సిరి ప్రశస్త 511, అఫ్రోజుద్దీన్ 508, ఎన్. జస్వంత్ 507, సామా నిషాద్ 506, బి. రిషిప్త 504, ఎం. చరిష్మా 503 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను, సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. ఈ విజయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ విజ్డమ్ విద్యాభారతి విద్యాసంస్థలను ప్రశంసించారు.

# కుటుంబ పెద్ద మరణిస్తే వారసత్వ ఉద్యో గాలు కల్పించాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త :

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు కుటుంబ పెద్ద మరణిస్తే వారసత్వ ఉద్యో గాలు కల్పించాలని బి ఆరెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు సారంగాపూర్ మండలం లోని లక్ష్మీ దేవిపల్లెలో బుధవారం విఆర్ఏ ఉద్యోగం చేస్తూ మృతి చెందిన



పెద్ద నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు ఉద్యోగం చేస్తూ మృతి చెందిన కుటుంబంలో వెంటనే అర్హత ఆధారంగా కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు ఇప్పటికే పలువురు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి వస్తుందని వెంటనే వారిని గుర్తించి నియామకాలుచేపట్టాలని డిమాండ్ చేశారు ఆయన తో పాటు నాయకులు పాల్గొన్నారు




# హత్యాయత్నం కేసులో కొనసాగుతున్న పోలీసుల విచారణ

## అనుమానితులను విచారిస్తున్న పోలీసులు

## తమ పైకి రాకుండా మేస్త్రీల ప్రయత్నాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

హత్యాయత్నం కేసులో పోలీసుల విచారణ కొనసాగుతుంది. హత్యాయత్నం జరిగి వారం రోజులు కావస్తుండడం ఒక్కొక్క అనుమాని తుడిని పోలీసులు విచారిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు కలకుంట్ల కిషన్ రావు పై ఆంధ్ర మేస్త్రి వద్ద పనిచేస్తున్న చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన శైలేంద్ర గత మంగళవారము సాయంత్రము హత్యాయత్నానికి పాల్పడ్డాడు. కిషన్ రావు ఇంటి వెనుక భాగాన ఒక ఇంటి నిర్మాణం జరుగు తుండి నిబంధనలకు విరుద్ధంగా గోడ నిర్మాణ విషయంలో కిషన్ రావు ఆక్షేపించారు. దీంతో ఆ ఇంటి నిర్మాణంలో పనిచేస్తున్న శైలేంద్ర గడ్డపారతో కిషన్ రావు తలపై పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. తలకు బలమైన గాయం తగిలి ప్రాణాపాయ స్థితిలో హుటాహుటిన కిషన్ రావును ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ అనంతరం ఇప్పుడిప్పుడు కోలు కుంటున్నాడు. తలకు బలమైన గాయం కావడంతో ఎవరితో ప్రస్తుతం మాట్లాడలేకపోతున్నాడు. సంఘటన జరిగిన తక్షణమే హత్యాయత్న నిందితుడు శైలేంద్ర ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. సంఘటన జరిగిన రాత్రి నిందితుడి పక్షాన మేస్త్రి కొంతమంది అనుమాయిలతో స్టేషన్ కి వెళ్లి పోలీసులతో లాబీయింగ్ చేసే ప్రయత్నం చేశారన్న ఆరోపణలు లేకపోలేదు. హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడి వెనుక ఎవరున్నారు అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. అత్యాయత్నం కేసులో ఇప్పటికి అనుమానం ఉన్న పలువురిని విచారించగా, విచారణలో భాగంగా మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తిని పోలీసులు బుధవారము పట్టుకెళ్ళినట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా హత్యాయత్న నిందితుడు మాల కొండయ్య మేస్త్రి వద్ద పని చేస్తున్నాడు. జరిగిన సంఘటన ఎక్కడ తన మెడకు చుట్టుకుంటుందోనని సదరు మేస్త్రి తన అనుమాయిలతో స్టేషన్ కి వెళ్లి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. మేస్త్రి వద్ద పనిచేసే వ్యక్తి ఇంతటి దారుణానికి ఒడిగట్టలేదని, దీని వెనుక కొంతమంది హస్తం ఉండవచ్చునన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకపోతే సంఘటన విషయంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మృదుస్వభావిగా పేరుండి బిజెపి పార్టీలో చురుకుగా పాల్గొనే కిషన్ రావు ను హత్య చేయదాన్ని పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. కుట్ర పన్నడం వెనుక గల నిజ నిజాలు బయటకు తీసేందుకు స్థానిక నాయకులు బిజెపి అధిష్టాన నాయకులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం.

# పంచాయతీ కార్యదర్శి సంతకాల ఫోర్జరీ కేసు నమోదు

చందుర్తి ప్రభాతవార్త:



పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి తప్పుడు ఇంటి ధ్రువీకరణ పత్రం పొందిన ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ బుధవారం తెలిపారు.ఎస్సై కథనం ప్రకారం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాగుల తిరుపతి తన ఇంటిపై హౌసింగ్ లోన్ పొందుటకు పంచాయతీ కార్యదర్శి కళాజ్యోతి సంతకాల ఫోర్జరీ తో పాటు,తప్పుడు స్టాంపులు తయారు చేయడంలో అతనికి సహకరించిన వారిపై పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ అధికారుల సంతకాలు ఫోర్జరీ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# జీవాలను పంటలను చల్లగా చూడు ఎల్లమ్మ తల్లి

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జీవాలను పంటలను చల్లంగా చూడు రేణుక ఎల్లమ్మ తల్లి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్నారు. మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... కుర్మ సోదరులు 5 సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి బోనాలు కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలుఎల్లమ్మ తల్లి జీవాలను పంట పొలాలను మనపైన ఆ తల్లి కృప ఉండాలి అన్నారుమన ప్రాంతంతో పాటు యావత్తు సమాజిన్ని తల్లి చల్లగా చూడాలని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పది ఫలితాలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ ప్రభంజనం

కోరుట్ల, ప్రభాతవార్త ఏప్రిల్ :29




తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుభి మోగించింది. 56 మంది విద్యార్థుల్లో 37 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. 580 మార్కులతో గుంటుక రిషిత్, అధే వైష్ణవి లు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కేపీఎస్ కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ ఈ విజయం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు గర్వకారణమని తెలిపారు. 10వ తరగతిలో ఐటీ ఫౌండేషన్ అమలు చేయడం ద్వారా ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఉత్తమ విద్యా ప్రమాణాలను కొనసాగిస్తూ ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్, అధ్యాపక బృందం అభినందించారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో భీమారం మండల విద్యార్థుల సత్తా

**- 99.49శాతం ఉత్తీర్ణత**

భీమారం, ప్రభాతవార్త:




ఈ ఏడాది నిర్వహించిన ఎస్ఎస్సి (ళీళీది) పరీక్షల్లో భీమారం మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండలానికి గౌరవం తీసుకువచ్చారు. వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉన్నత మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తిరుకోవెల యోగన్ 574 మార్కులు, కానుగంటి అభిషేక్ 570 మార్కులు సాధించగా, గోవిందారం గ్రామానికి చెందిన గీతిక వైష్ణవి 568 మార్కులు సాధించి ప్రతిభను రుజువు చేశారు. విద్యార్థుల ఈ విజయాలు గ్రామాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణమయ్యాయి. క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కృషి చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ ఏడాది మండలంలో 99.49!! ఉత్తీర్ణత నమోదు కావడం ఎంతో ఆనందకరం. ఇది విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల పట్టుదలకి నిదర్శనం" అని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. అలాగే ఇతర విద్యార్థులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.

## కోరుట్ల నూతన సి.ఐ లక్ష్మీ నారాయణ కు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాత వార్త

ఇటీవల బదిలీపై వచ్చి కోరుట్ల నూతన సి.ఐ గా బాధ్యతలు చేపట్టిన సి.ఐ లక్ష్మీ ్మనారాయణ కి బుధవారం రోజున ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బలిజ రాజిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ తో ఘనంగా సన్మానిం చారు.. కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్ది మురళిధర్ లు పాల్గొన్నారు



## కథలాపూర్ కస్తూర్బా పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత

కథలాపూర్ ప్రభాతవార్త

కథలాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని కేజీబీవీ ప్రత్యేక అధికారి లావణ్య తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో బి . సంహిత 546 మార్కులు మొదటి స్థానంలో ,రెండవ స్థానంలో కె .నందిని 541 మార్కులు సాధించారు. .రక్షి త 530, వర్షిణి 527, అంజలి 519, సంజన 518, వైష్ణవి 515,.అఖిల 514, అర్చన 512, నిహారిక 511, హిందూ 509,.రోజా 505 మార్కులు సాధించారు. మొత్తం 12 మంది విద్యార్థినులు 500 కి పైగా మార్కులు, సాధించారు అని కే.జి.బి.వి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లావణ్య తెలిపారు. విద్యార్థినుల ఫలితాల పట్ల పాఠశాల ఉపాధ్యాయినులు. తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ , ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## మల్యాల మండలంలో టెన్త్ లో సత్తా చాటిన బాలికలు

**చొప్పదండి నియోజకవర్గం లోనే**

**టాపర్ గా నిలిచిన వాగ్దేవి విద్యార్థులు**

మల్యాల /ప్రభాతవార్త



టెన్త్ పరీక్ష ఫలితాలలో మల్యాల మండలంలోని పలు పాఠశాలలకు చెందిన బాలిక లే అద్భుతమైన ఫలితాలను సాధించారు, అంతేకాకుండా చొప్పదండి నియోజకవర్గం లోనే అత్యధిక మార్కులు సాధించి టాపరులుగా నిలిచారు, మండల కేంద్రంలో గల వాగ్దేవి పాఠశాలకు చెందిన విద్యార్థులు చర్ల గడ్డం మహాన్విత 589 మార్కులతో మండలంలోని టాపర్ గా నిలవడమే కాకుండా చొప్పదండి నియోజకవర్గం లోనే అధిక మార్కులు సాధించి సత్తా చాటింది, ఇదే పాఠశాలకు చెందిన నల్ల శృతికి రెడ్డి 581, పులి నక్షత్ర 572 మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ పోకల నరేష్ కుమార్ తెలిపారు, ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా టెన్త్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు, కస్తూర్బా పాఠశాలలో 43 విద్యార్థులకు 43 మంది పాసైనట్లు ప్రత్యేక అధికారి స్రవంతి తెలిపారు, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో హాజరైన విద్యార్థులు అందరూ పాసైనట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ ఎన్ఎస్వి పాఠశాలలో పరీక్ష రాసిన బాలురు 43, బాలికల 37 మంది పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు,

## పది ఫలితాల్లో చొప్పదండి సిద్ధార్థ ప్రభంజనం

**573 మార్కులతో అస్ర రికార్డ్**

**సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి**

చొప్పదండి, ప్రభాతవార్త:




తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో చొప్పదండి నియోజకవర్గం లోని సిద్ధార్థ స్కూల్ విద్యార్థిని ఎండి అస్ర 573 మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలల్లోనే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలిచిందని, అలాగే కొండపర్తి సిరి చందన 567 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. 550 మార్కుల పైన 11 మంది విద్యార్థులు, 500 పైన 31 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, అలాగే 100!! ఫలితాలు సాధించామని శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ శ్రీపాల్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయం వెనుక విద్యార్థుల నిరంతర శ్రమ, తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల, పాఠశాల యజమాన్యం ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఎన్నో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో అత్యంత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ మేడం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## పదిలో మాస్ట్రో స్కూల్ పార్వతి జగిత్యాల జిల్లాలో మూడవ ర్యాంక్

కథలాపూర్ ప్రభాతవార్త,



బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో, కథలాపూర్ మాస్ట్రో పాఠశాల విద్యార్థి ఏలేటి పార్వతి జగిత్యాల జిల్లా స్థాయి లో 587 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచింది, ఈ సందర్భంగా మాస్ట్రో పాఠశాలల చైర్మన్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ పదవ తరగతిలో 74 మంది విద్యార్థులు ఉండగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని. ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన పార్వతీతోపాటు పాఠశాల విద్యార్థులను ఆయన అభినందించారు సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో 99.50శాతం ఉత్తిర్ణత

మేడిపల్లి :: ప్రభాత వార్త







మండలంలోని పది జిల్లాపరిషత్ హైస్కూల్స్ రెండు ప్రైవేట్ స్కూల్స్ శ్రీ కృషవేణి, ఎస్టీ పాల్స్ సన్ రైస్ నుండి ఈ విద్యా సంవత్సరం లోమొత్తం 307 మంది విద్యార్థులు బాలికలు 203, బాలురు 194పరీక్షలు రాయగా 99.50శాతం ఉత్తి ర్ణత సాధించినట్లు ఎం ఈ ఓ ఆకుల లక్ష్మి ్మనర్సయ్య తెలిపారు. కేజీబీవీ విద్యార్థిని జి. గ్రీష్మ 568/600 సాధించి మండల టాపర్ గా నిలిచింది. టీజీడబ్ల్యూఆర్ఈఎస్ విద్యార్థి మంతెన. వర్షిత్ ద్వితీయ స్థానంలో, ఎం. శివశరణ్య 561/600, కట్లకుంట, 561/600 బలగం వర్షిణి దమ్మన్నపేట, బుర్రి జ్యోష్న ఎ్ర పాల్స్ సన్ రైస్ లు తృతీ య స్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థుల ను ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

## పది ఫలితాల్లో 97శాతం ఉత్తీర్ణత

కోరుట్ల, టౌన్, ప్రభాత వార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కోరుట్ల మండల, పట్టణం లోని ప్రభుత్వ పాఠశాలల్లోని 18 వివిధ యాజమాన్యాల పాఠశాలల నుంచి 770 మంది విద్యార్థులు హాజరుకాగా 746 మంది విద్యార్థులు మండలంలో 97శాతం ఉత్తీర్ణత సాధించారని కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేషం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దిగువ పేర్కొన్న12 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణ సాధించాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యూసుఫ్ నగర్, ఐలాపూర్, పైడిమడుగు, జోగన్ పల్లి, చిన్న మెట్పల్లి, నాగులపేట, వెంకటాపూర్, మోహన్ రావు పేట, కేజీబీవీ కల్లూరు, తెలంగాణ మోడల్ స్కూల్ కల్లూరు, మైనార్టీ స్కూల్ మరియు సోషల్ వెల్ఫేర్ బాయ్స్ కోరుట్ల. ఇందులో మండలంలో 580 మార్కులతో మోడల్ స్కూల్ కల్లూర్ విద్యార్థిని కుమారి అల్లే జాహ్నవి ప్రథమ స్థానం, 578 మార్కులతో ద్వితీయ స్థానం ముమ్మాడి సాయి చరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోహన్ రావు పేట సాధించారు. వీరిని జిల్లా విద్యాధికారి శ్రీ కే రాము అభినందించారు మరియు 100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను మరియు విద్యార్థి విద్యార్థులను అభినందించారు.




# ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించాలి

### -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్, జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలిం చాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణాతో పాటు పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాపై అధికారులు పూర్తి నియంత్రణ ఉంచాలి. నిబంధనల ప్రకారమే ఇసుక విక్రయాలు జరగాలి. అక్రమాల నియంత్రణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెనీ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను కూడా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి ఉండాలి

### -జిల్లా కలెక్టర్ హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29, ప్రభాతవార్త :**



ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలంటే అధార్ కార్డు తప్పని సరియని ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండాలని కలెక్టర్ హరిత అన్నారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధార్ మానిటరింగ్ కమిటి సమావేశానికి అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ చిత్త రంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్ల, యుఐడిఎఐ రాష్ట్ర అసిస్టెంట్ మేనేజర్ నరేష్ తో కలిసి కలెక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు అధార్ కార్డు తప్పని సరి అన్నారు. 5 నుండి 15 సంవత్సరాల లోపు 13781 మంది విద్యార్థులు అధార్ అప్ డేట్ చేసుకోలేదని, 15 సంవత్సరాలు దాటినా 5130 మంది విద్యార్థులు ఇంకా అధార్ అప్ డేట్ చేసుకోలేదన్నారు. నీట్, ఎంసెట్ పోటి పరిక్షలకు బయోమెట్రిక్ హాజరు విధానం ఉంటుందని, అధార్ అప్ డేట్ కాక పోతే బయోమెట్రిక్ హాజరు సమస్య ఉంటుందని తెలిపారు. పుట్టిన తేది రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో అధార్ ను అనుసధానం చేసుకోవాలణి, పివిటిజి గ్రామాలలో ప్రతి ఒక్కరు అధార్ కార్డు కలిగి వుండేలా ప్రత్యేక అధార్ నమోదు శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అధార్ కార్డులో 100 సంవత్సరాలు దాటిన వారి వివరాలు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలలో సంప్రదించాలన్నారు. జిల్లాలో 87 అధార్ నమోదు కేంద్రాలు పని చేస్తున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ మేనేజర్ గౌతం రాజ్, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నస్పూర్, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** జిల్లాలో వ్యవసాయ సాగులో అధిక పంట దిగుబడి సాధించేందుకు రైతులు మెలకువలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్నరకం వడ్ల సాగుపై రైతులు దృష్టి సారించేలా అధికారులు ప్రోత్సహిం చాలని తెలిపారు. రైతులకు పంట సాగులో అవసరమైన మెలకువలు, సూచనలు అందించాలని, నాణ్యమైన పంట దిగుబడి సాధించేలా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ అందిస్తున్నందున రైతులకు ఆర్థిక లాభం చేకూరేలా వచ్చే వానాకాలం సీజన్ లో సన్న రకం వడ్లను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 1 లక్ష 57 లక్షల ఎకరాలలో అంచనా పంట సాగు విస్తీర్ణం గుర్తించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చినట్లైతే ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన ప్యాడి క్లీనర్లు, కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, రైతులకు త్రాగునీరు, నీడ ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు లబ్ధి చేకూరేలా పంట సాగు చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలి

సైబర్ మోసాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచ రణలో భాగంగా జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాలలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి ఎస్.ఐ. మధుసూదన్, కళాశాల ప్రిన్సిపల్ కె. సుజాత, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆనంద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రిలియంట్ విద్యార్థులు

**జూలపల్లి, ప్రభాతవార్త:**

పదవ తరగతి 202526 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులు మడ్డి హరిణి 580/600, అబ్బేంగుల చరణ్య 567/600, గోస్కుల నిక్షిత 565/600 అత్యధిక మార్కులు సాధించారు. పాఠశాలలో మొత్తం



విద్యార్థులు 22 మంది ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణులైనారు. ఇందులో 13 మంది 500కు పై మార్కులు సాధించారు. వీరిని పాఠశాల యాజమాన్యం కొండ సత్యం ప్రధానోపాధ్యాయులు, గోనె పరశరాములు, దామరపెల్లి భూపాల్ రెడ్డి, రఫిక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# పెట్రోల్ డబ్బాతో వ్యక్తి నిరసన

**సారంగాపూర్, ప్రభాత వార్త:** రేచపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అతని తల్లి పేరున మీద ఇంటి స్థలాన్ని తన పేరున మార్చడానికి పంచాయతీ అధికారులు కాలయాపన చేస్తున్నారని యువకుడు బుధవారం గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద పెట్రోల్ డబ్బతో వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఆయన కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్తే మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన బాస నాగెంధర్ అనే యువకుడు అతని తల్లి పేరున ఉన్న ఏడుగుంటల ఇంటి స్థలంఖి విషయంలో అన్నదమ్ములకు గొడవలు అయ్యాయని ఈవిషయంలో పెద్దమనుషుల వద్ద పంచాయతీ కాగా 7గుంటల స్థలాన్ని రూ. 6.50 లక్షలకు తాను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నాడు. ఈ స్థలం రిజిస్ట్రేషన్ కోసం జగిత్యాల వెళ్లితే 7 గుంటల స్థలానికి రెండు ఇంటి నంబర్లు ఉంటే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పరని ఈ విషయం కార్యదర్శికి చెప్పగా అక్కడ ఎందుకు ఇక్కడే ముటేషన్ చేస్తానని తనకు రూ.30వేలు ఇవ్వలని అడిగినట్లు ఆరోపించాడు. బుధవారం డబ్బులు పట్టుకుని వస్తే నాగునూర్ సంఘటనతో తాను చేయనని ఇబ్బందులకు గురి చేస్తున్నారని సాయంత్రం వరకు డబ్బులు తీసుకుని పనిచేస్తామ లేదంటే పెట్రోల్ పోసుకుని సావమంటావ్ అని ఆవేదన వ్యక్తం చేస్తు అక్కడి నుండి. వెళ్లిపోయాడు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ని వివరణ కోరగా నాగేందర్ తల్లి కి సంబదించిన ఇల్లు రిజిస్ట్రేషన్ తన పేరు మీద మార్చడానికి కొరకు జగిత్యాల సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆ ఇంటి కి సంబదించిన ధ్రువీకరణ పత్రాన్ని రాసి ఇచ్చానని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో కాకపోవడం తో మళ్ళీ గ్రామ పంచాయతీ కి వచ్చి మార్పిడి చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు వెల్లడించారు అతని చేసిన ఆరోపణలు అన్ని అవాస్తమని అతని నుంచి నాకు ప్రాణ హాని ఉంది అని కార్యదర్శి సంతోష్ రావ్ ఈ ఘటన పై మండల ఎస్సై కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## పది ఫలితాల్లో కస్తూర్బా పాఠశాల విద్యార్థుల హవా

### 585 మార్కులు సాధించి మండల టాపర్ గా విద్యార్థి వినీల



**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం పన్నూర్ గ్రామంలో గల కస్తూర్బా పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో సత్తా చాటారు. 40 మంది విద్యార్థులకు 40 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి మండల టాపర్ గా పాఠశాలకు చెందిన పి.వినీల 585 మార్కులు సాధించి విజయ కేతనం ఎగురవేసింది. అలాగే 18 మంది విద్యార్థులు500 మార్కుల పైన సాధించి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొమురయ్య కస్తూర్బా పాఠశాల ఏవో మంజుల విద్యార్థులను అభినందించారు. బేగంపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100!! ఉత్తీర్ణత సాధించగా ఎస్. పూర్ణచందర్ విద్యార్థి 554 మార్కులతో మండల స్థాయిలో రెండవ స్థానంలో నిలిచాడు. చందనాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 17 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి ఏ, హసీనా విద్యార్థి 524 మార్కులు సాధించింది. కల్వచర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 27 మందికి 24 మంది 97శాతం ఉత్తీర్ణత సాధించగా డి. వర్షిని 524 మార్కులు సాధించింది. సుందిళ్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 20 మందికి 19 మంది 99శాతం ఉత్తీర్ణత సాధించగా పి. పూజ విద్యార్థి 530 మార్కులు సాధించి సత్తా చాటింది. నాగ పెల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 34 మందికి 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 97!! ఫలితాలు సాధించి చల్ల, భరత్ కుమార్ 522 మార్కులు సాధించారు. వెంకట్రావు పల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించగా ఎం. రీతిక 525 మార్కులు సాధించింది. రామయ్య పల్లె ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి ఎండి షాబు విద్యార్థిని 474 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మండల టాపర్‌గా పిల్లమర్రి సాయి శివాని

**కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండలంలోని మల్యాల గ్రామ పంచాయతీ పరిధి ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలు పిల్లమర్రి సాయి శివాని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో 571 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన మరికొంత మంది విద్యార్థినులు ఐలి జ్ఞానిక(562), జిల్లెల కీర్తన526), వెలిశాల అక్షయ(524), లు మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనుముల పోచయ్య యాదవ్ విద్యార్థినిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాల సాధించాలని ఆకాంక్షించారు. సాయిశివానికిప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## పెళ్లి వేడుకలో మానవత్వం చాటిన నాంపల్లి ఫౌండేషన్

### చేయూతనిస్తున్న సర్పంచ్ సంపత్

### కల్యాణ కానుకతో కన్నీళ్లు తుడిచిన ఫౌండేషన్

**జూలపల్లి, ప్రభాతవార్త:**

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో నిరుపేద కుటుంబానికి నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అండగా నిలిచింది. గ్రామానికి చెందిన చొప్పదండి శంకర కుమార్తె వివాహ వేడుకకు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు నాంపల్లి సంపత్ కుమార్ హాజరై మానవత్వాన్ని చాటుకున్నారు. పెళ్లి సందర్భంగా ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహా యాన్ని అందజేసి తమ ఉదారతను ప్రదర్శించారు. ఈ సహాయం నిరుపేద కుటుంబానికి పెద్ద ఊరటనిచ్చిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపెల్లి సంపత్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలోని పేద కుటుంబాలకు ఇలాంటి సహాయం ఎంతో అవసరమని స్వామి ఈ సందర్భంగా తెలిపారు. నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ గత కొంతకాలంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతోంది. విద్య, వైద్యం, పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత అందిస్తూ ఆదర్శంగా నిలుస్తోందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి, పేదల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని ఫౌండేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంతో తేలుకుంట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఫౌండేషన్ చొరవను గ్రామ ప్రజలంతా అభినందిస్తున్నారు.



# హిందువుల మౌనం దేశానికి ప్రమాదం

## -రాష్ట్రీయ సేవా సమితి జిల్లా ప్రచారక్ ఎలికట్టే మహేందర్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

దేశంలో హిందువులకు జరుగుతున్న అన్యాయాలపై హిందూ బాందవుల మౌనం దేశానికే ప్రమాదకరమని రాష్ట్రీయ సేవా సమితి జగిత్యాల జిల్లా ప్రచారక్ ఎలికట్టే మహేందర్ అన్నారు. పట్టణంలోని రాణా ప్రతాప్, ఆజాద్ బస్తీ ల ఆధ్వర్యంలో కోదండరామాలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన దేశంలోని హిందువుల మౌనం దేశానికి ప్రమాదకరంగా మారిందని, హిందువుల మౌనం భవిష్యత్తులో వీడాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ మతం ధ్వంసం కావడానికి, అన్య మతస్తులు రెచ్చిపోవడానికి కూడా హిందువుల మౌనం కారణం అని, ఇప్పటికైనా హిందువులు బాధ్యత, ఐకమత్యంతో ఉండా ల్సిన అవసరం ఉంద న్నారు. వేదిక అధ్యక్షులు ద్యానవేని గంగాధర్, రాష్ట్రీయ సేవా సమితి ప్రచారిక వెల్ది స్రవంతి, సత్యానంద మహర్షి ఆశ్రమం స్వామీజీ శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామిలు హిందూ సంస్కృతి, సంప్రదాయాలు, స్త్రీల అలవాట్లపై పెంపోందికోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. కార్యక్రమంలో భాగంగా సభ ప్రారంభానికి ముందు మహిళలచేత గోమాత పూజ కార్యక్రమం నిర్వహించగా..వేదికపై పిల్లలు ప్రదర్శించిన హనుమాన్ చాలీసా, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను అలరించాయి. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు సోప్పరి శ్రీనివాస్, జోగ జగదీశ్వర్, 13, 21, 22వ వార్డుల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త:

సారంగాపూర్ మండలం లోని బట్టపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన గుర్రం మధు పావని దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి బుధవారం గృహ ప్రవేశం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇళ్ల ను ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపారు ,చీర కానుకగా అందజేశారు ,గ్రామానికి చెందిన తిరుపెల్లి దుబ్బమ్మ కొమురయ్య ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో తహసీల్దార్ వహీద్, ఎంపీడీఓ సలీం, , ,మాజీ సర్పంచ్ లు రాజేందర్ రెడ్డి నారాయణ రావు గుర్రం స్వామి డిల్లీ రామారావు, మల్లేశం, ఉప సర్పంచ్ రాజయ్య నాయకులు మల్యాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి లు సుధాకర్ రావు, సాయిలు, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, స్తానిక వార్డు సభ్యులు శోభన్ నాయకులు ప్రేమానందం మండల నాయకులు అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాల్లో అక్షర పాఠశాల ప్రభంజనం

100శాతం ఫలితాలతో మండల టాపర్‌గా అక్షర విద్యార్థిని హర్షిని

బీర్‌పూర్ ప్రభాత వార్త:




"ఫలితం ఏదైనా.. విజయం మాత్రం అక్షర పాఠశాలదే! ప్రతి ఏటా చరిత్రను తిరగరాయడం ఈ పాఠశాలకు అలవాటుగా మారింది. తాజాగా విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అక్షర విద్యార్థులు మరోసారి సత్తా చాటి, మండల స్థాయిలోనే 100శాతం ఫలితాలు సాధించడం తో పాటుఅగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు."బుధవారం రోజు విడుదలైన ఫలితాల లో మండల స్థాయిలు అఖండ విజయాన్ని నమోదు చేస్తూ విద్యార్థులు సత్తా చాటారు. అక్షర పాఠశాలకు చెందిన విద్యార్థిని హర్షిని 600 మార్కుల గాను 578 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్ గా నిలిచింది. మండలంలో మేటి.. పదవ తరగతి ఫలితాల్లో ఖీఅక్షరఖీకు సాటి ఎవ్వరూ లేరు! అనే విధంగా అక్షర ఫలితాలు ఉన్నాయి. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన హర్షినిని, ఆమె తల్లిదండ్రులను మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ) నాగభూషణం, పాఠశాల కరస్పాండెంట్ మారుతి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రతి ఏటా జిల్లా స్థాయి మండల స్థాయి ఫలితాల్లో అక్షర పాఠశాల తన ఆధిపత్యాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. పాఠశాలలో పాటించే క్రమశిక్షణ, ఉపాధ్యాయుల నిరంతర కృషితోనే ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని కొనియాడారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ, తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కు నాణ్యమైన విద్యాబోధనతో పాటు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ విజయం కేవలం పాఠశాలది మాత్రమే కాదని, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం వల్లనే సాధ్యమైందని ఆయన తెలిపారు. టాపర్‌గా నిలిచిన హర్షినిని, ఇతర విద్యార్థులను ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

# రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు

జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు

రామకృష్ణాపూర్‌లో ముగిసిన అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు నిలిచింది అని జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు అన్నారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ వేదికగా గత 3 రోజులుగా అంటే ఏప్రిల్ 27 నుండి 29 వరకు అత్యంత ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ బుధవారం ఘనంగా ముగిసింది. డీఎఫ్ఏ (జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్) ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. నేడు జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు, రంగారెడ్డి జిల్లాకు చెందిన బలమైన హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ జట్టుతో తలపడింది. ఆట ఆరంభం నుండే ఇరు జట్లు హోరాహోరీగా పోటీ పడ్డాయి. అయితే కరీంనగర్ క్రీడాకారిణులు వ్యూహాత్మకంగా ఆడి 10 గోల్ తేడాతో ఘన విజయం సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ గణపతి మరియు ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.




# యువత సన్మార్గంలో నడవాలి : ఏఎస్సై మల్లయ్య

**మంథని రూరల్ ప్రభాతవార్త:**యువత సన్మార్గంలో నడవాలని, డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు అలవాటు పడకూడదని ఏఎస్సై మల్లయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మంథని కాలేజీ గ్రౌండ్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, యువతకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేటి యువతే రేపటి భారత భవిష్యత్తు అని వారు మంచి అలవాట్లు అలవరచుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. డ్రగ్స్ మాదక ద్రవ్యాల వాడకం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. తల్లి దండ్రులు కూడా పిల్లలపై నిరంతరం పర్యవేక్షణ ఉంచి, మంచి మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యార్థులు స్థానికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

మల్లాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే నూతన కార్యక్రమాన్ని మల్లాపూర్ మండల కేంద్రంలో బుధవారం రైతు వేదిక లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతు..ప్రభుత్వం వ్యవసాయ నైపుణ్యాన్ని నేరుగా రైతుల పొలాలకు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని, రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడం, అధిక రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, అధిక డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహించడం వ్యవసాయ ఆదాయాన్ని పెంచడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మధు బిందు, ఏ.ఈ.ఓ గజానంద్, ఉప సర్పంచ్ సోమరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి, కళ్లెం మహిపాల్ రెడ్డి, కొప్పెల కృష్ణా రెడ్డి, అనిల్ రెడ్డి, వార్డు సభ్యులు షబ్బీర్, ముత్యాల గంగా రాజం, ముష్కరి రమేష్, క్యాతం మల్లా రెడ్డి, కొప్పెల శేఖర్, కృష్ణవేణి, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పారావుపేటలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అప్పారావుపేట గ్రామంలో ప్రియాంక గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ (ఐకెపి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వినీల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, డిప్యూటీ తహసీల్దార్, ఉపసర్పంచ్‌లు, వార్డ్ సభ్యులు, ఏపీఎం మల్లేశం, సీసీ మంగ, విఓఏ మోనిక, గ్రామ సంఘం అధ్యక్షులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ బోనాల వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్

జగిత్యాల టౌన్ ప్రభ వార్త



జగిత్యాల పట్టణంలో రేణుక ఎల్లమ్మ పట్నాలు బోనాలు జాతర మహోత్సవ కార్యక్రమానికి బుధవారం జగిత్యాల చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఓడి బియ్యం సమర్పించారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ మాట్లాడుతూ దేవుని దయతో పట్టణ ప్రజలు అందరూ పాడి పంటలతో, ఆయురారోగ్యములతో సుఖ సంతోష ములతో ఉండాలని ఆకాక్షించారు. కౌన్సిలర్‌లు కోరే జయ గంగమల్లు, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, మానపురి పవిత్ర మహేష్, చెట్టే గంగాధర్, ఏనుగుల లావణ్య రాజు, బడుగు పద్మ రాజేందర్, కూతురు శేఖర్, కో ఆప్షన్ సభ్యులు వీరభతిని పద్మజ శ్రీనివాస్, నాయకులు పిప్పరి అనిత పుల్ల మల్లయ్య గట్టు రాజు గంగమల్లయ్య చెట్టే భార్గవ్ కోరే గంగాధర్ కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలో సొంతింటి కళ సహకారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఇల్లు లేని వారికి ఇండ్లు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ అధికారంలో సొంతింటి కళ నెరవేరిందని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెంలో పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించారు. సర్పంచ్ మల్లు గారి పద్మ, తహసిల్దార్ మారుతి రెడ్డి ఎంపీడీవో రాజేందర్ లతో కలిసి నూతన గృహప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంతింటి కళ ను ప్రభుత్వం నెరవేర్చిందని తెలిపారు. నూతన గృహప్రవేశాలు చేసుకున్న కుటుంబ సభ్యులకు నాయకులు నూతన



బట్టలు అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపల్లి, వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, నిశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజేశ్వర్, సోషల్ మీడియా వారియర్ గౌరీశంకర్, టేకుమల్ల ప్రవీణ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



# అన్నపూర్ణ రిజర్వాయర్ ను సందర్శించిన కలెక్టర్,ఎస్పీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని అనంతగిరి గ్రామ శివారులోని అన్నపూర్ణ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే బుధవారం సందర్శించారు. రిజర్వాయర్ సామర్థ్యం, నీటి నిల్వ, తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతగిరి పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్, ఎస్పీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చరిత్ర, ప్రాముఖ్యత, వివరాలను ఆలయ అధికారులను అడిగి



తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, సిబ్బంది పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# పది ఫలితాల్లో మండేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో అద్భుత విజయాన్ని సాధించి మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి 98!! ఉత్తీర్ణతతో పాటు పలువురు విద్యార్థులు ఉన్నత గ్రేడ్లు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విఠల్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల





పట్టుదల, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని అన్నారు. ఈ ఫలితాలలో ప్రథమ శ్రేణి మార్కులు సాధించిన విద్యార్థులు మొదటి స్థానం పి.కౌశిక్ 573, రెండో స్థానం కె. స్రుహిత్ కుమార్ 571, మూడో స్థానం ఎల్. నవీన్ 568 సాధించగా 500 మార్కులకు కు పైగా 39,550 మార్కులకు కు పైగా 11 మంది కి వచ్చాయి అని అన్నారు. విద్యార్థులు సాధించిన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

# పది ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ విద్యార్థుల ప్రభంజనం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ విద్యార్థులు పదవ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ విద్యార్థులు స్టేట్ ర్యాంకులను సాధించారు. 600 కు 594 మార్కులను అద్వితా నాయక్ ,కీర్తిక 587 మార్కులు, పాషా కు 584 మార్కులు, నందిని కి 582 మార్కులు సాధించారు. 594 మార్కులు సాధించిన అద్విత ను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ అభినందించారు . అభినందించారు.





2025-2026 విద్యా పరీక్షలకు హాజరైన 66 మంది విద్యార్థులు 66 మంది ఉత్తీర్ణులై 100 శాతం విజయం సాధించారని ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు

# సరస్వతి విద్యానికేతన్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో సర్పంచ్ గాదగోని సాగర్, ఉప సర్పంచ్ సందీప్, పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు

# గంభీరావుపేట మండలంలో 95.5ఉత్తీర్ణత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల లో గంభీరావుపేట మండలంలో 95.5!! శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండల వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాల కు గాను 575 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 546 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, 27 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. మండల పరిధిలోని నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని సంజన 600 మార్కులకు గాను 568 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. లింగన్నపేట, కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రణవి 600 మార్కుల కు, 565 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో, లాస్య 600 మార్కులకు 563 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. మండల వ్యాప్తంగా పది పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి సంటి గంగారాం లతోపాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు

# రాష్ట్ర స్థాయి మార్కులతో శ్రీ చైతన్య విద్యార్థులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

శ్రీ చైతన్య విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో 600 మార్కులకు 594 నివృతి, 591 మార్కులు నిత్యశ్రీ సాధించారు. 550 పైగా 47 మంది విద్యార్థులు,500 పైగా 73 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు . విజయం సాధించిన విద్యార్థులను ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ రాంబాబు, ప్రిన్సిపల్ రాజిరెడ్డి అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గణేష్, రవీందర్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# పదిలో ఆదర్శ పాఠశాల ప్రభంజనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త





మండలములోని రహీం ఖాన్ పేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదిలో ప్రభంజనం సృష్టించిన్నట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ బుధవారం తెలిపారు. పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 100!! ఉత్తీర్ణత సాధించి అద్భుతమైన విజయాన్ని అందించారని అన్నారు. ఎం హర్షిణి 588/600, బి సాయి హర్షిత 586/600, జి అఖిల 585/600 మండల టాపర్ లుగా నిలిచారని సూచించారు. ఈ అద్భుత విజయం సాధించిన విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు మరియు శిక్షణ నిచ్చిన ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పదిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థి లక్ష్మి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మండలములోని మహర్షి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో లక్ష్మి అనే విద్యార్థి 579 మార్కులు సాధించి మండలములో టాపర్ గా నిలిచింది. ద్వితీయ స్థానములో నవజ్యోతి స్కూల్ కు చెందిన విద్యార్థి 578 మార్కులు సాధించారు నామ్యాపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బూస ప్రణవి576 మార్కులు సాధించి తృతీయ స్థానములో నిలిచింది. అదేవిధంగా నామపూర్ మోడల్ స్కూల్లో సాయి త్రిలోక్ 572తేజస్విని 570, మార్కులు సాధించి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.



# కాంగ్రెస్ స్టేట్ మహిళా ప్రెసిడెంట్ ను కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:కాంగ్రెస్ పార్టీ మహిళ స్టేట్ ప్రెసిడెంట్ స్వర్ణక్కను రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కామన్ వనిత కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.



# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నేతలు

గుండాల, ఏప్రిల్ 29 ప్రభాతవార్త

:మండలంలోని నూనెగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి మండల పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు.

# పదో తరగతి ఫలితాలలో యాదాద్రి 98.30 శాతం ఉత్తీర్ణతతో రికార్డు

ప్రభుత్వ పాఠశాలలలో సత్తా చాటిన విద్యార్థులు

భువనగిరి రూరల్ ఏప్రిల్ 29 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా పదో తరగతి ఫలితాల్లో ఈసారి రికార్డు స్థాయి ఉత్తీర్ణత నమోదై విద్యారంగంలో కొత్త మైలురాయిని నమోదు చేసింది. జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లాలో మొత్తం 98.30 శాతం ఉత్తీర్ణత సాధించబడిందిఅభినందించారు.

# డ్రగ్స్ నిర్మూలన, మహిళల పిల్లల భద్రత అందరి బాధ్యత

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**-మాదకద్రవ్యాల నిర్మూలన..**
**మహిళల, బాలల భద్రత పై అవగాహన కార్యక్రమలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ మరియు ఈగిల్ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా చైల్డ్ సేఫ్టీ సే నో టు డ్రగ్స్" కార్యక్రమాన్ని వారం రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సూచించిన 5వ అంశమైన పిల్లల భద్రత మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని



గ్రామాలు, పట్టణాల్లో పోలీసు సిబ్బంది ప్రత్యక్షంగా వెళ్లి డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత జీవితమే కాకుండా కుటుంబం మరియు సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగంపై ఇప్పటికే పోలీస్ శాఖ కఠిన నిఘా ఉంచిందని, గతంలో గంజాయి కేసుల్లో ఉన్న వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. డ్రగ్స్ వినియోగించే వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించడం ద్వారా వారిని సరికొత్త మార్గంలో నడిపించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లల భద్రత విషయంలో ఎటువంటి రాజీ ఉండదని, వారి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.

# పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

**కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా 100శాతం ఉత్తీర్ణత**

బీర్ పూర్ ప్రభాత వార్త:









పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు తమ సత్తా చాటాయి. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఫలితాలను సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాయి. వేలకు వేలు ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తూ ఆర్థిక భారం మోస్తున్న తల్లిదండ్రులకు ఈ ఫలితాలు ఒక భరోసాను కల్పించాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గురువుల కృషి.. విద్యార్థుల పట్టుదనిర్విరామ కృషి, క్రమశిక్షణతో కూడిన బోధన వల్లనే ఈ అత్యుత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని విద్యావేత్తలు కొనియాడుతున్నారు. ఉచిత భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాం వంటి వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల విలువను తల్లిదండ్రులు గుర్తించాలని విద్యాశాఖ అధికారులు కోరుతున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం మాట్లాడుతూ.. "ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఇంజనీరింగ్, ట్రిబుల్ ఐటీ (బాసర)వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధిస్తూ ఉన్నత స్థాయిలో స్థిరపడుతున్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు బీర్ పూర్ టాపర్ కే.నిహారిక(573), తుంగూరు టాపర్ జి. మను శ్రీ (572), కొల్వాయి టాపర్ ఎన్. రిషిక (563), నర్సింహుల పల్లె టాపర్ జి.శ్రీనిధి(570) మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సత్యరాజ్, మరియు నరసింహులపల్లె ఉపాధ్యాయ బృందాన్ని విద్యాశాఖ అధికారి నాగభూషణం ప్రత్యేకంగా అభినందించారు. మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్ఎస్ఎస్పి పరీక్షలలో జిల్లాకు రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లో గత నెల మార్చి 13 నుంచి ఏప్రిల్ 15 వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో జగిత్యాల జిల్లా అద్భుత విజయంతో 98.87 శాతం తో రాష్ట్రంలోనే 4వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా మొత్తంగా 12687 మంది విద్యార్థులకు గాను 12544 మంది విద్యార్థులు అద్భుతంగా విజయాన్ని సాధించారని ,గతంలో నాలుగవ స్థానం మరియు ఇప్పుడు కూడా అదే స్థానాన్ని నిలుపుకోవడం సంతోషకరమని అదేవిధంగా ప్రస్తుతం 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు 254 కావడం గర్వకారణం అని ఇదే విధంగా మిగతా పాఠశాలలు స్ఫూర్తిగా తీసుకొని కృషి చేయాలని ఇట్టి విజయానికి కృషిచేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, వివిధ మండలాల విద్యాధికారులను , పాఠశాల సిబ్బందిని, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని మునుముందు కొనసాగించాలని ఆకాంక్షించినారు. ఈ విజయానికి విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని తెలిపారు. ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులో విజయాలు సాధించి జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శ్రీమతి లత(రెవెన్యూ) మరియు (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్, జిల్లా విద్యాధికారి కె.రాము, ఎంఈఓ లు, జిల్లా కోఆర్డినేటర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల రూరల్ మండలం, కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి మండల టాపర్గా నిలిచారు. గత సంవత్సరం కూడా మండల టాపర్గా నిలిచిన ఈ పాఠశాల, ఈ ఏడాది కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగించి విద్యారంగంలో తమ ప్రత్యేకతను చాటుకుంది. మండల స్థాయిలో ఆడెపు శృతి 600 మార్కులకు గాను 575 మార్కులతో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, అప్సా ఫాతిమా 573 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. వీరితో పాటు పి. అక్షర 572, జి. సంజన 570 అత్యధిక మార్కులు



సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారు. పాఠశాల సాధించిన మొత్తం ఫలితాలను పరిశీలిస్తే, 18 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించగా, 58 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి సత్తా చాటారు. పాఠశాల మొత్తంగా 99 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డి.సరితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినం దించారు.

# జగిత్యాల వార్త

## పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో సిద్ధార్థ విద్యా సంస్థల ప్రభంజనం

జగిత్యాల టౌన్ ప్రభాతవార్త:




జగిత్యాల పట్టణంలోని సిద్దార్థ విద్యా సంస్థలు మరోసారి తమ ప్రతిభను చాటుకుంటూ పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో అద్భుత విజయాన్ని సాధించాయి. విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 591, 590 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. అదే విధంగా 591,590 తో పాటు 580 పైన 21 మంది విద్యార్థులు, 570 పైన 63 విద్యార్థులు , 550 పైన 149 విద్యార్థులు, 500 పైన 324 విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి సంస్థకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. అదే విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ, మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, సూర్య గ్లోబల్ స్కూల్ యాజమాన్యాలు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బోయినపల్లి శ్రీధర్ రావు, బియ్యాల హరి చరణ్ రావు, రజిత, మోనిక హరి చరణ్ రావు, సుమన్, అజిత, ఉపా ధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మెరిసిన తపోవన్ హై స్కూల్ ఆణిముత్యాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:








ప్రభుత్వం వెలువరించిన పదో తరగతి పరీక్ష ఫలి తాల్లో స్థానిక తపోవన్ హై స్కూల్ విద్యార్థులు తమ సత్తా ను చాటారు. షిఫా 578 మార్కులతో ప్రథమ స్థానం పొందగా, బి హర్షవర్ధన్ 562, ఎస్ నిఖిల్ 554, అభిషేక్ 535 మార్కులతో పాఠశాలకు ఘన విజయాన్ని అందించారు 100 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా పాఠశాల కరెస్పాం డెంట్ శ్యామ్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినం దిస్తూ ఈ విజయానికి కారకులైన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఎస్సి ఫలితాలలో నారాయణదే హవా

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



స్థానిక నారాయణ పాఠశాలలో మరోసారి ఎస్ఎస్సి ఫలితాల విజయ దుందుభిని మోగించారు. జిల్లా స్థాయిలోనే 591 మార్కుల తో దాసరి నిహాల్ ప్రథమ స్థానం పొందారు. దాసరి నిహాల్ హాల్ టికెట్ నే. 2606102773. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఎ జి ఎం చైతన్య రావు , సత్యం రావు , ప్రిన్సిపాల్ క్రాంతి కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## పది ఫలితాల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పదవ తరగతి ఫలితాలలో కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. పారమిత విద్యాసంస్థ స్థాపించి 30 సంవత్సరాలైన సందర్భంగా ఈ అత్యుత్తమ ఫలితాలు



యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఆనందాన్నిఇచ్చినట్లు ఒక ప్రకటనలో స్కూల్ యాజమాన్యం పేర్కొంది. ఈ ఫలితాలు పారమిత ఒకే ఒక స్టేట్ బోర్డు బ్రాంచ్‌కు సంబంధించి నన్నారు. పారమిత స్థాపించిన మొదటి నుండి ప్రతి యొక్క విద్యార్థి ప్రతిభను మెరుగుదిద్దడం పాఠశాల యొక్క సిద్ధాంతమని తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించామని పేర్కొన్నారు. ఫలితాలలో రాచమల్ల ఆధ్య 583 మార్కులు, రామక కార్తికేయ 583, గట్టు సంప్రీతి 582 మార్కులు సాధించగా 84 మంది విద్యార్థులు 90శాతం పైగా, 173 మంది విద్యార్థులు 80శాతం పైగా, 198 మంది విద్యార్థులు 70శాతం పైగా, 99 మంది విద్యార్థులు 60శాతం పైగా మార్కులు సాధించినట్లు వెల్లడించారు .ఫలితాలలో గణిత, సాంఘీక శాస్త్రం, తెలుగు లో 100 కు వంద మార్కులు.. ఆంగ్లం, సామాన్య శాస్త్రంలో 99, హిందీలో 98 మార్కులు సబ్జెక్టు వారిగా అత్యధిక మార్కులు విద్యార్థులు సాధించారనీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రస్మిత, వినోదరావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత, సమన్వయకర్త శ్రీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాలకు ఉత్తమ సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ఛైర్మన్ ఇనుగంటి ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

## పది ఫలితాల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ హనుమాన్ నగర్‌లోనీ బ్లూబెల్స్ హై స్కూల్ విద్యార్థులు




బుధవారం ప్రకటించిన పదవతరగతి ఫలితాలలో అద్భుత విజయాన్ని సాధించినట్లు స్కూల్ యాజమా న్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరుసగా పదవ సంవ త్సరం 100శాతం ఉత్తీర్ణత నమోదు చేసి, మరోసారి విద్యా ర్థులు ప్రతిభను చాటుకున్నారనీ తెలిపారు. ఈ సంవత్సరంలో అత్యధికంగా 583 మార్కులతో కె. యజ్ఞశ్రీ ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణమయ్యారనీ పేర్కొన్నారు. అత్యున్నత మార్కులు సాధించిన వారి వివరాలు వెల్లడించారు. కె. యజ్ఞశ్రీ 583, టి. రిషిత్ 581, పి. అక్షయశ్రీ 58, టి. నిహాల్ 580, యం. దీపిక 579, యం. వినయశ్రీ 576, బి. రిషి నందన్ 575, ఆర్. శ్రీహర్ష 574, యస్. మారుతి 574, బి. సాయి సుహాన్ 573, యన్. మోక్షక్ 571, యం. యశ్వంత్ పటేల్ 571 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. మొత్తం 54 మంది విద్యార్థుల్లో 48 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషమన్నారు. అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులను, ప్రిన్సిపల్, కరస్పాండెంట్ శ్ జంగ సునీత మనోహర్ రెడ్డి అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పది ఫలితాల్లో జాన్సన్ కోరా విద్యార్థుల విజయకేతనం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పదవతరగతి ఫలితాలలో నగరంలోని జాన్సన్ కోరా పాఠశాల విద్యార్థులు587, 581, 580, 570, 577, 575, 565, 564, 563, 557, 556, 555, 558, 557, 556, 555, 554, 552, 551, 550 మార్కులతో




వంద శాతం ఉతీర్నాత సాధ్నిచారనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వారి తల్లీతండ్రులను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోషరెడ్డి లు పుష్పగుచ్ఛం అందించి శుభకాంక్షలు తెలియజేసారు. అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ ఎస్విజెసి విద్యాసంస్థ ఎప్పుడూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకే పాటుపడుతుందని తెలిపారు. విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులకి, తల్లి తండ్రులకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మానేరు విద్యార్థుల విజయకేతనం..

.కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పదవతరగతి వార్షిక ఫలితాల్లో కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్వితీయ మార్కులను కైవసం చేసుకొని విజయకేతనం ఎగురువేసినట్లు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. విద్యాసంస్థలకు చెందిన సుస్వరా మోఖ్తిక, అర్ఫా యుస్రా, సానియా లు 574 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిచారన్నారు. అజ్మతున్నీస్సా 572, పర్నికా 570 మార్కులు సాధించగా 65 శాతం మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించి రాష్ట్రంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించి ప్రభంజనం సృష్టించినట్లు తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత శాతంతో పాటు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణతలో కూడా 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా పలువురు విద్యార్థులు పలు సబ్జెక్టులలో 100 మార్కులను సాధించి సత్తా చాటినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బుదవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మానేరు విద్యా సంస్థల విద్యార్థులు స్టేట్ లెవల్ మార్కులను కైవసం చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కేవలం విద్యలోనే కాకుండా అన్ని రంగాల్లో మానేరుల విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న పలు ఒలంపియాడ్‌లో మానేరు విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంక్‌లను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఇంచార్జిలు, కో ఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తదితరులు అభినందించారు.



# కరీంనగర్ వార్త

## మానకొండూరు మండల టాపర్ కె. కీర్తపది

### పరీక్షలో మండలంలో 99.64 శాతం ఉత్తీర్ణత

### ఎంఈఓ శ్రీనివాస్

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండలంలోని పదవ తరగతి 2026 ఫలితాలలో మండలంలో 99.64 శాతం ఉత్తీర్ణత సాధించి, ఎం జి పి మోడల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మండల టాపర్ గా కే. కీర్తన 584/600, రెండవ స్థానంలో బి, హర్షిని 583/600, ఎస్, మధుప్రియ 583/600,







మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానంలో విజయకేతనం ఎగరవేసినట్లు తెలిపారు. పది పరీక్ష ఫలితాలలో బాలికలే టాపర్ గా నిలిచారు. మానకొండూరు మండలంలోని ఊటూరు గ్రామ ప్రభుత్వ హైస్కూల్ తి. నిఖిత 550/600, పోలగాని శివమణి 541 /600, ( బాలికల పాఠశాల, మానకొండూరు) మార్కులు సాధించారని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించారని, గత ఏడాది కంటే ఈ సంవత్సరం 500 పైగా మార్కులను చాలామంది విద్యార్థులు సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థిని, ఉపాధ్యాయులను ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించారు. కేజీబీవీ పాఠశాలలో పది ఫలితాలు.. మానకొండూర్ (శ్రీనివాస్ నగర్) గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏం స్వప్న బుధవారం తెలిపారు. పాఠశాల టాపర్ గా వి. హర్షిత 524/600, రెండవ స్థానంలో పి. జ్ఞాశ్వరి 519/600, బి. వైష్ణవి519/600, మూడవ స్థానంలో ఆర్. సిరి చందన 518/600, మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే పదవ తరగతి లో 49 మంది విద్యార్థులకు ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు. పోచంపల్లి మోడల్ స్కూల్ లో వందశాతం ఉత్తిర్ణత మానకొండూరు, మండలంలోని పోచంపల్లి ఆదర్శ పాఠశాల లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తిర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ బుధవారం తెలిపారు. పదవ తరగతిలో 86మంది విద్యార్థులకు గాను 86 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆదర్శ పాఠశాల టాపర్ గా కె . శ్రీజ 576/600, పి . వేదశ్రీ 569/600, బి . అలేఖ్య 567/600, కె . సంజన 561/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారని తెలిపారు.

## కొనుగోలు పక్రియ వేగవంతం చేయాలి..

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి..

మానకొండూర్/ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మానకొండూరు మండలంలోని ముంజంపల్లి గ్రామ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ముందుగా మానకొండూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకంలో భాగంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఇండ్లను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు తాహ సిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వివి వరలక్షి ్మ, హౌసింగ్ ఏఈ కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పది పరీక్షలో ఉత్తమ ఫలితాలు.

### వెల్ది పాఠశాల టాపర్ గా అంతగిరి తనిషి.

మానకొండూర్, ప్రభాతవార్త:

2026 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి



పరీక్ష ఫలితాలలో మానకొండూరు మండల పరిధిలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రా పెల్లి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. వెల్ది ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాల టాపర్ గా అంతగిరి తనిషి 528/600, ( వెల్ది), రెండవ స్థానంలో రాపాక అక్షయ 526/600,( వెల్ది ), మూడవ స్థానంలో కొమ్మ. గీతిక 516/600,( లింగాపూర్), నాలుగో స్థానంలో జాఫిన్ 504/600, ( తోటకుంటపల్లి ) గ్రామాల విద్యార్థులు పాఠశాల టాపర్ గా నిలిచారు. 35 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 34 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 97.14 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పరీక్ష ఫలితాలలో బాలికలు టాపర్ గా నిలిచారు. ఈ



సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించారని తెలిపారు. పాఠశాల టాపర్ గా అంతగిరి తనిషి, రాపాక అక్షయ ను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## పత్తి మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మార్కెట్ చైర్మన్.

**.దళారుల దందాకు చెక్ , రైతులకు న్యాయం జరిగే కొత్త దారి..**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ పత్తి మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాలను కాపాడే దిశగా బుధవారం మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఘాటుగా స్పందిస్తూ ఇప్పటి వరకు దళారుల చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు నేరుగా అందేలా మార్కెట్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోవడం మానుకుని, నేరుగా మార్కెట్ యార్డుకు తీసుకువచ్చి అమ్ముకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు. మధ్యవర్తుల మోసాలకు బలి కాకుండా, పారదర్శక వ్యవస్థలో తమ పంటను విక్రయిస్తే రైతులకు సరైన ధర లభిస్తుందని వివరించారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు తక్షణ చెల్లింపులు, సరైన తూకం, పారదర్శక విధానం అమలు చేస్తామని తెలిపారు. రైతుల కష్టానికి తగిన గౌరవం ఇవ్వడం ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఎలాంటి అక్రమాలు, అవినీతి, దళారుల దౌర్జన్యాలను సహించబోమని హెచ్చరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సదానందం, పాషా, రాజేశ్వరరావు, కందాల తిరుపతి, హమాలి సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సెంటర్ ఇన్చార్జి ఎగిత అశోక్, అర్థిదారులు, ఖరీదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు ఇతర సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల త్యాగాలు.. చరిత్రలో చిరస్మరణీయం.. సిపి గౌస్ అలం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ప్రాణాలను, వారి ఆస్తులను కాపాడడంలో ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలు ఈ సృష్టిలో వెలకట్టలేనివని, వారి త్యాగాలు ఈ చరిత్రలో చిరస్మరణీయమని కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ మహ్మద్ గౌస్ అలం అన్నారు. బుధవారం హుజురాబాద్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి హాజరైన సిపి గౌస్ అలంకు హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు కర్ణాకర్, రామకృష్ణగౌడ్, పులి వెంకట్‌లతో పాటు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన ప్రత్యేక బ్యారేగ్‌ను సిపి గౌస్ అలం ప్రారంబించారు. ఈ సందర్బంగా కమీషనర్ గౌస్ అలం మాట్లాడుతూ ఈ ప్రత్యేక బ్యారేగ్ నిర్మాణం పోలీసులకు ఎల్లవేళలా స్పూర్తినిస్తుందన్నారు. ఈ స్మారక బ్యారేగ్ విధి నిర్వహణలో అసువులు బాసిని పోలీసుల గౌరవార్థం ప్రత్యేకంగా నిర్మించినట్లు సిపి గౌస్ అలం అన్నారు. సమాజసేవలో ప్రతినిత్యం శాంతిభ్రదతల పరిరక్షణకై పోలీసులు పడుతున్న తపన వారి వృత్తి నిబద్దత అంత ఇంత కాదన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొంది ఫ్రెండ్లీ పోలీస్‌గా నిలవాలన్నది పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. హుజురాబాద్‌లో అతితక్కువ సమయంలో నాణ్యమైన వసతులతో ఈ బ్యారేగ్‌ను నిర్మాణం చేయడం ఈ బ్యారేగ్ పోలీసుల వసతి సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతుందని సిపి గౌస్ అలం ఆశాభావం వ్యక్తం చేసారు. త్వరితగతిని నిర్మాణం పూర్తి కావడానికి చొరవ చూపిన హుజురాబాద్ ఎసిపి మాదవి టౌన్ ఎస్‌హెచ్‌వో కర్ణాకర్‌లను స్టేషన్ సిబ్బందిని సిపి గౌస్ అలం ప్రత్యేకంగా అభినందించారు.

**సొంత భవనాల్లోకి పోలీస్ స్టేషన్లు..**

కరీంనగర్ జిల్లా పరిధిలో ఒకటి, రెండు చోట్ల అద్దె భవనాలలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్‌ల నిర్మాణంపై దృష్టి సారించామని, రాష్ట్ర ప్రభుత్వం సరిపడ నిధులు మంజూరు చేసిందని, ఇక కొత్త పోలీస్ స్టేషన్‌ల నిర్మాణంపై దృష్టి సారించామని ఇప్పటికే స్థల సేకరణ పూర్తయిందని రానున్న కొద్ది రోజుల్లో శాంతి భద్రతల కోసం అత్యాధునికి పోలీస్ భవనాల నిర్మాణ పనులు ప్రారంభిస్తామని సిపి గౌస్ అలం వెల్లడించారు. హుజురాబాద్ పట్టణంతో పాటు జిల్లాలో పలుచోట్ల ట్రాఫిక్ నియంత్రణకు హోంగార్డులతో తాత్కలిక ఏర్పాట్లు చేసామని సిపి వెల్లడించారు. ప్రస్తుతం ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రతిపాధనలు ఇప్పట్లో లేవన్నారు. కరీంనగర్, వరంగల్ కొత్త హైవే పూర్తయిన తర్వాత ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అప్పుడు ట్రాఫిక్ ప్రతిపాదనలు ఆలోచిస్తామన్నారు. అనంతరం జరిగిన హుజురాబాద్ డివిజన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలతో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహించి, హుజురాబాద్ సబ్ డివిజనల్ అధికారి వాసంశెట్టి మాధవి పనితీరును సిపి గౌస్ అలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐలు బి శ్రీనివాస్, సబ్ డివిజన్ పరిదిలోని సబ్ ఇన్స్‌పెక్టర్‌లు యూనస్ అలీ, రాధకిషన్, స్వాతి, తిరుపతి, క్రాంతి, కమలలతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కమలాపూర్‌లో పదో తరగతి ఫలితాల హవా:

**98.82శాతం ఉత్తీర్ణత బిట్ల భరత్ 576క్రం. మండల టాపర్:**

**100శాతం సాధించిన 14 పాఠశాలలు**

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో పదవ తరగతి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 29న విడుదల కాగా, మండల వ్యాప్తంగా 98.82 శాతం ఉత్తీర్ణత నమోదై విద్యాశాఖ అధికారులను ఆనందంలో ముంచెత్తింది. మండలంలోని 14 ప్రభుత్వ, 4 ప్రైవేటు, 3 రెసిడెన్షియల్ పాఠశాలలు కలిపి మొత్తం 21 పాఠశాలల నుంచి 593 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 586 మంది విజయం సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 98.85 గా, బాలికల ఉత్తీర్ణత శాతం 98.78 గా నమోదైంది. ఏప్రిల్ 23 వరకు జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి రికార్డు సమయంలో ఫలితాలు విడుదల చేయడం విశేషం.టాపర్ల సత్తా: రెసిడెన్షియల్స్ హవా మండల స్థాయిలో మహాత్మా జ్యోతిభా ఫూలే బాలుర పాఠశాలకు చెందిన బిట్ల భరత్ 576 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి మండల టాపర్‌గా రికార్డు సృష్టించాడు. భరత్ స్వస్థలం ఊకల్, గీసుకొండ మండలం కావడం గమనార్హం. ఇక మహాత్మా జ్యోతిభా ఫూలే బాలికల పాఠశాలకు చెందిన జి. మధు ప్రియ, అదే బాలుర పాఠశాలకు చెందిన వి. కృతిక్ ఇద్దరూ 573 మార్కులతో ద్వితీయ స్థానాన్ని పంచుకోగా, మర్రిపల్లిగూడెం కాకతీయ పాఠశాల విద్యార్థి వంగ రోహిత్ 572 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. టాప్3 స్థానాలను రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులే కైవసం చేసుకోవడం విశేషం.ప్రభుత్వ బడుల ప్రభంజనం ప్రభుత్వ పాఠశాలలు సైతం ఈసారి సత్తా చాటాయి. 13 ప్రభుత్వ పాఠశాలల నుంచి 203 మంది పరీక్ష రాయగా 198 మంది ఉత్తీర్ణులై 97.54!! ఫలితాలు సాధించారు. కమలాపూర్ జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన మొగిలిచెర్ల అశ్విత 549 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలిచి అందరి మన్ననలు పొందింది.100!! ఫలితాల పంట మండలంలో మొత్తం 21 పాఠశాలలకు గాను 14 పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం మరో రికార్డు. ఇందులో 14 ప్రభుత్వ, మోడల్ స్కూళ్లకు గాను 9 పాఠశాలలు, 3 రెసిడెన్షియల్ స్కూళ్లకు గాను 2 పాఠశాలలు, 4 ప్రైవేటు పాఠశాలలకు గాను 3 పాఠశాలలు 100!! ఫలితాలు సాధించి ప్రత్యేకత చాటుకున్నాయి.ఈ అద్భుత ఫలితాలపై మండల విద్యాశాఖాధికారి కె. శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. "విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమిష్టి పట్టుదల, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమైంది. అత్యధిక మార్కులు సాధించిన టాపర్లకు, 100!! ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు" అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షి ంచారు. మండలంలో ఇంత భారీ ఉత్తీర్ణత శాతం నమోదు కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంబరాలు చేసుకుంటున్నారు.






# హుజూరాబాద్ వార్త



## 10వ తరగతి ఫలితాలలో న్యూ మిలీనియం పాఠశాల విద్యార్థుల విజయ కేతనం.....

**విద్యార్థులను అభినందించిన న్యూ మిలీనియం విద్యాసంస్థల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి..**

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయ కేతనం మోగించారు. పాఠశాలకు చెందిన మేకల రామ్ తేజ 600 మార్కులకు గాను 572 మార్కులు సాధించి పాఠశాలకు మంచి గౌరవం తేవడంతో పాటు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ మూసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు



సాధించిన రామ్ తేజను పుష్పగుచ్ఛంతో అభినందించారు. అనంతరం చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ న్యూ మిలీనియం విద్యాసంస్థలు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి శిక్షణను ఇచ్చే ఉపాధ్యాయులు ఉండడం అభినంద నీయమని అన్నారు. చదువులో క్రీడలలో సాంస్కృతిక కార్యక్రమాలలో ఏ కార్యక్రమమైనా న్యూ మిలీనియం విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు ముందంజలో ఉంటారని తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో పాటు పట్టుదల కృషితో ముందుకు సాగే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమన్వయం వల్లనే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతారని వెల్లడించారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా సీతారామాంజనేయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభం ప్రతిష్ట...సీతారాములకల్యానం.

.వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము మల్లారెడ్డిపల్లి గ్రామములో ఆ గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,ఆర్య వైశ్య మండల ప్రతినిధి పల్లెర్ల కిరణ్ ల ఆధ్వర్యములో దాతల,గ్రామస్థుల విరాళాలతో నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ దేవాల యములో విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా మూడో రోజు అయిన బుధవారం విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభం, సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సీతారా ముల కల్యాణం కు కరీంనగర్ కు చెందిన ఆదర్శ ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ కరివేద సత్యనారాయణ పుట్టే మస్తెలు,తలంబ్రాలు తీసుక రాగా



వందలాది మంది భక్తుల హాజరు కాగా వేద పండితుడు శ్రీ రాంభట్ల శివ శర్మ మంత్రోచరణలతో భాజ భజంత్రీల నడుమ వైభవంగా జరిగింది.ఈ మహోత్సవానికి గోనెల సమ్మయ్య కళా బృందం చేసిన ఆటపాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత....

**మండల టాపర్ గా విష్ణు...**

వీణవంక, ప్రభాత వార్త :

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో వీణ వంక మండలం కేంద్రములో కస్తూర్బా,పి ఎం శ్రీ మోడల్ స్కూల్ తో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి తెలిపారు.కాగా చల్లూరు ప్రభుత్వ పాఠశాల కు చెందిన ఎక్కపల్లె విష్ణు 575 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలువగా రెండవ స్థానంలో అదే పాఠశాల విద్యార్థిని సాత్విక 561 మార్కులు సాధించి రెండవ స్థానంలో,ఎలబాక పాఠశాల లో చదివిన సింధు 559 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచినట్లు ఆమె తెలిపారు.



# వరి, మక్కల కొనుగోళ్లలో పారదర్శకత

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా వరి, మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్ది కుంట గ్రామంలో సింగిల్ విండో, ఐకేపీ, హకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈసారి ముందుగానే వరి, మక్కల కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాకు రూ. 2,400 మద్దతు ధర ప్రకటించామని, మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీలు, డీసీఎంఎస్ సహకారంతో కొనుగోళ్లు చేపడుతున్నామని వెల్లడించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. వరి కొనుగోళ్లలో ఎక్కడా గింజ కటింగ్ ఉండదని స్పష్టం చేస్తూ, తడిసిన లేదా రంగు మారిన ధాన్యాన్ని కూడా రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు బోనస్ కల్పించడం ద్వారా రైతులకు అదనపు లాభం చేకూరుతోం దన్నారు. రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్ సరఫరా సమృద్ధిగా ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సింగిల్ విండో, ఐకేపీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విజేతలకు శుభాకాంక్షలు

శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల ప్రకటన

గోదావరిఖనిలో నాణ్యమైన ఇంటర్ విద్యతో పాటు ఐఐటీ, నీట్‌కు ప్రత్యేక అకాడమీ శిక్షణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌సీ-2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ కాకతీయ జూనియర్ కళాశాల అభినందనలు తెలిపింది. విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా నాణ్యమైన బోధనతో పాటు పోటీ పరీక్షలకు దృఢమైన పునాది వేస్తున్నామని యాజమాన్యం పేర్కొంది. అడ్డగుంటపల్లి, మార్కండేయ కాలనీలోని కళాశాలలో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, ఎంఈసీ, ఏసీఈ గ్రూపులు



అందుబాటులో ఉండగా, ఎంపీసీ-జేఈఈ, బీపీసీ-నీట్, ఎంపీసీ- ఈఏపీసెట్, బీపీసీ-ఈఏపీసెట్ వంటి సమగ్ర కోర్సులతో విద్యార్థులకు మార్గదర్శనం అందిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లోని శ్రీ కాకతీయ ఐఐటీ !! నీట్ అకాడమీ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ప్రత్యేక శిక్షణ కొనసాగుతోందని వెల్లడించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని చెప్పారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాలను సంప్రదించాలని సూచించారు.

# భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో పెరిక సంఘం సేవా స్ఫూర్తి

సంఘ భవన నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

దుండే మల్లేష్‌కు ఘన సన్మానం

- సహకారం కోరిన రాష్ట్ర అధ్యక్షుడు

గోదావరిఖని , ప్రభాతవార్త:

హన్మకొండలోని భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కోకపేటలో నిర్మాణంలో ఉన్న సంఘ భవనానికి పెద్దపల్లి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు దుండే మల్లేష్ రూ.5 లక్షల విరాళాన్ని ప్రకటించి, ఆ చెక్కును రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్‌కు అందజేశారు. విరాళం ప్రకటించిన దుండే మల్లేష్‌ను రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్య రాణి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ విజయ్ కుమార్, కోకపేటలో



నిర్మాణంలో ఉన్న సంఘ భవనం మన ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహకరించాలని, సంఘ సభ్యులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో విశ్వభారతి విజయ డంకా

మూడు పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత

- రికార్డు సృష్టి578 మార్కులతో అబ్దుల్ ఫరహాన్ అగ్రస్థానం



**ఎన్టిపిసి ,ప్రభాతవార్త:** ఎస్సెస్సీ 202526 ఫలితాల్లో రామగుండం మండలంలో విశ్వభారతి విద్యాసంస్థలు మరోసారి అగ్రస్థానాన్ని దక్కించుకుని తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి"టాపింగ్ టౌన్"గా పేరు తెచ్చారు. ఈ ఏడాది ఫలితాల్లో అబ్దుల్ ఫరహాన్ 578 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. ఆయన తర్వాత వెంకట నారాయణ 574, ఎం. అంకిత్ రెడ్డి 572, టీ. మేఘన 568, టీ. అక్షయ 567 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల ఈ విజయాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపాయి. ఇంకా విశేషమేమంటే సెయింట్ జోసెఫ్, విశ్వభారతి, నవోదయ హైస్కూల్‌లలో 100 శాతం ఉత్తీర్ణత నమోదై రికార్డు సృష్టించాయి. ఈ సందర్భంగా విశ్వభారతి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ యాదగిరి గౌడ్ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని కొనియాడారు. అనంతరం స్వీట్లు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. విద్యలో నాణ్యత, క్రమశిక్షణ, మార్గదర్శకత్వం ఉంటే విజయాలు సాధ్యమేనని విశ్వభారతి విద్యాసంస్థలు మరోసారి నిరూపించాయి. ఈ సందర్భంగా సంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్, ఇన్చార్జులు బంధారపు తిరుపతి గౌడ్ ,బంధారపు ప్రవీణ్ గౌడ్ లు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు

## పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల సత్తా

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు విశేష ప్రతిభ కనబరిచాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల విద్యాలయం, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలల నుంచి మొత్తం 570 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 300 మంది బాలురు, 270 మంది బాలికలు ఉండగా, 291 మంది బాలురు, 266 మంది బాలికలు ఉత్తీర్ణులై మొత్తం 557 మంది విజయాన్ని సాధించారు. మండలంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 97.72గా నమోదైంది. ఇందులో బాలికలు 98.52 శాతం, బాలురు 97.00 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు చెందిన డి. సిరివల్లిక 585 మార్కులతో ప్రథమ స్థానం సాధించారు. మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల సుల్తానాబాద్‌కు చెందిన ఏ. జశ్విత 575 మార్కులతో ద్వితీయ స్థానం పొందగా, మోడల్ స్కూల్ గర్రెపల్లికి చెందిన కే. సాక్షిత్ 573 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. సాంఘిక సంక్షేమ పాఠశాల బాలుర విభాగానికి చెందిన బి. రామ్ చరణ్ కూడా ప్రతిభ చాటారు.





# పెద్దపల్లి వార్త



## మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్లు

### -కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని కునారం, మంగపేట, వెన్నంపల్లి, జాఫర్ ఖాన్ పేట గ్రామాల్లో బుధవారం సింగిల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యు డు .చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు. గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాకు రూ. 2,400/ మద్దతు ధర నిర్ణయించిందన్నారు. రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 22 వేల ఎకరాల్లో రైతులు మక్కాజొన్న పంటను సాగు చేశారని దానికి అనుగుణంగా కొనుగోలు చేపడతామని హామీ ఇచ్చారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారఈ కార్యక్రమంలో మండల మార్కెట్ చైర్మన్ గ్రామీణ తిరుపతిరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సాయ గౌడ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గా జనగన సదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సింగిల్ విండో ఐకెపి సీసీలు పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సెస్సీ ఫలితాలలో కృష్ణవేణి పాఠశాల దుందుభి

500పైగా మార్కులు సాధించిన 102 మంది విద్యార్థులు

577 మార్కులతో శివకేశవ అగ్రస్థానం













**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థలు కృష్ణవేణి పాఠశాలలు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. 2026 సంవత్సరానికి సంబంధించిన ఎస్సెస్సీ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. పాఠశాల యాజమాన్యం వెల్లడించిన వివరాల ప్రకారం, మొత్తం 102 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి విశేష ఫలితాలు అందించారు. వీరిలో 24 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది. అత్యధికంగా 577 మార్కులతో బి. శివకేశవ పాఠశాలలో ప్రథమ స్థానం సాధించారు. తదుపరి స్థానాల్లో ఏ. కేదారేశ్వర్ 574 మార్కులు, జి. అమూల్య 571 మార్కులు, ఎస్. ఆరాధ్య 570 మార్కులు, బి. హర్షిత మరియు ఎన్. శ్రీ హరిణి తలో 569 మార్కులు సాధించి మెప్పించారు. ఈ ఫలితాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యా యుల నిబద్ధత, అలాగే పాఠశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనంగా నిలిచాయి. ఈ సందర్భం గా పాఠశాల యాజమాన్యం, ప్రిన్సి పాల్ మరియు ఉపాధ్యాయులు విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**పాత పద్ధతిలో కొనుగోలు చేయాలని ఆదేశాలు**

రామడుగు, ప్రభాతవార్త :

రామడుగు మండలం గోపాల్ రావు పేట షానగర్ రామడుగు మండల కేంద్రాలలో వరి ధాన్యం కొలుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు సెంటర్లో అధికారులు నిబంధనల పేరుతో మిల్లర్లు అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఏకరువు పెట్టారు.



మధ్యాహ్నం గోపాలరావుపేట బస్టాండ్ లో కొనుగోలు నిరక్ష ్యం పై ధర్నా చేపట్టిన నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ వెంటనే మండలంలోని మూడు గ్రామాలలో సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రేపటినుండి కొనుగోలు సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని పాత పద్ధతిమాన్యువల్ లోనే ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ఉషారాణి స్థానిక తహసీల్దారులను సంప్రదించాలని తెలిపారు. వీరి వెంట డీఎస్ఓ నర్సింగరావు డి ఎం శ్రీకాంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ఉషారాణి తాసిల్దార్ రాజేశ్వరి సీఈఓ మల్లేశం వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.




## మృతి చెందిన పంచాయతీ ఉద్యోగికి ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామ పంచాయతీ ఉద్యోగి కొరివి లక్ష్మన్ ఆకస్మాత్తుగా మరణించగా గ్రామ పంచాయతీ నిధుల నుండి 10వేల రూపాయల ను తక్షణ ఆర్థిక సహాయం కింద మండల పంచాయతీ అధికారి రాజగోపాల్ అందజేశారు. సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, పంచాయతీ అధికారి రాజగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వహిజోద్దీన్, బిల్ కలెక్టర్ వాసిరజ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల వద్దకే శాస్త్రవేత్తలు

చొప్పదండి,ప్రభాతవార్త:

శాస్త్రవేత్తలు నేరుగా రైతుల వద్ద కే వచ్చి అనేక సలహాలు, సూచనలు ఇచ్చే కార్యక్రమం చొప్పదండి పట్టణం లో మే 1న నిర్వహిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు కోరారు. శాస్త్రవేత్తలు నేరుగా రైతుల వద్ద కే వచ్చి వ్యవసాయం లో మెళుకువలు, చేపట్టవలసిన శాస్త్రీయ పద్ధతులు గురించి వివరిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోని లబ్ది పొందాలని కోరారు.

## ఆన్లైన్ ప్రక్రియలో మార్పులతో రైతులకు ఎంతో మేలు

**చొప్పదండి మార్కెట్ చైర్మన్ మహేష్**

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన కొనుగోలు జరిగి, రైతుల ఖాతాల్లో తొందరగా డబ్బులు పడాలని ఆలోచనతో ఈసారి ప్రజా ప్రభుత్వం కొత్తగా ఆన్లైన్ ప్రక్రియలో మార్పులు చేపట్టిందని, ఈ విధానాన్ని రైతులు పూర్తిగా అర్థం చేసుకోవాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కోరారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చొప్పదండిలో సొసైటీ పర్సన్ ఇంచార్జ్ జమునారాణి, మార్కెట్ చైర్మన్ కొత్తూరీ మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరీ మహేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను వ్యవసాయ మార్కెట్లో కి తీసుకువచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధరలతో అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీతఅశోక్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, మొత్తం రాజేశ్వరి తిరుపతి, చిల్ల శ్రవణ్, జిట్టా కుమార్, సహకార సంఘం కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, సహకార సంఘం సిబ్బంది తోపాటు రైతులు పాల్గొన్నారు.

## వరి దాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

రామడుగు, ప్రభాతవార్త



మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకువచ్చి ఇరవై రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు చేయడం లేదని మండలంలోని గోపాల్ రావు పేట లో బస్టాండ్ కూడలి వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యాన్ని బి గ్రేడ్ తో కొనుగోలు చేయవద్దని, బి గ్రేడ్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని కనుక ఏ గ్రేడ్ తోనే కొనుగోలు చేయాలని, జిపిఎస్ సిస్టమును ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న మార్కెట్ యార్డు సెక్రటరీ వారికి నచ్చజెప్పి వెంటనే కొనుగోలు ప్రారంభిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. దాదాపుగా గంటన్నర సేపు కొనసాగిన ధర్నా వల్ల వాహనదారులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

**అత్యధిక మార్కులు 581**

చొప్పదండి,ప్రభాతవార్త:



పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా చొప్పదండి లోని రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ముసుకు అశ్విత 581 మార్కులు సాధించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా రికార్డు సృష్టించింది. ఇదే పాఠశాలకు చెందిన ఉరిడి వర్షిత 568 మార్కులు, గుంటి అఖిల 567 మార్కులు సాధించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన చెట్టు పెల్లి సింధు 567 మార్కులు సాధించింది. చొప్పదండి మండలంలోని ఆర్నకొండ, చాకుంటా, చొప్పదండి బాలికలు, గుమ్మలాపూర్, కాట్నపల్లి, రాగంపేట, రుక్మాపూర్, వెదురు గట్ట, పి ఎం శ్రీ టి జి ఎం ఎస్ చొప్పదండి, కేజీబీవీ చొప్పదండి, టి ఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఐ ఎస్ చొప్పదండి గర్ల్స్ 100శాతం ఫలితాలు సాధించి రికార్డు సృష్టించాయి. మండలంలోని ఆరు ప్రైవేటు పాఠశాల లు 100శాతం ఫలితాలను సాధించాయి.

## సెన్సెస్ స్వీయ నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

**మల్యాల మండల తహసిల్దార్ శ్రీనివాస్**

మల్యాల /ప్రభాత వార్త



భారత ప్రభుత్వం జన గణన 20 27 కార్యక్రమంలో భాగంగా దేశంలోనే మొదటిసారిగా స్వీయ నమోదు ప్రక్రియ అమలు చేస్తుందని, ఈ విధానంతో ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్లైన్లో నమోదు చేసుకునే సౌకర్యం కలుగుతున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలం తహసిల్దార్ జి, శ్రీనివాస్ కోరారు, బుధవారం ఆయన “ప్రభాతవార్త” తో మాట్లాడుతూ, దేశ జనాభా లెక్కల పారదర్శకత, కచ్చితంగా నమోదు కు ఈ సౌకర్యం ఎంతో మేలు చేస్తుందని, ఆన్లైన్ విధానం ద్వారా జనాభా వివరాలను నమోదు మరింత వేగవంతంగా పారదర్శకంగా జరిగేందుకు ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాట్లు చేసిందన్నారు, ఈనెల 26 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం మే నెల 10 వరకు అందుబాటులో ఉంటుందన్నారు, ప్రజలు అధికారిక వెబ్సైట్ ద్వారా లాగిన్ అయి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయవలసి ఉంటుందని, నమోదు పూర్తయిన తర్వాత ప్రతి కుటుంబానికి ఒక ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి కేటాయించ బ, తిరిగి మే 11 ఉండి చేపట్టబోయే ఇంటింటా జనాభా గణన సందర్భంగా వచ్చే అధికారులకు ఆన్లైన్ ఎస్ ఈ ఐడి నెంబర్ తప్పనిసరిగా తెలపాలన్నారు, స్వయంగా నమోదు చేసుకునే ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దారు శ్రీనివాస్ కోరారు,

## డిగ్రీ విద్యార్థుల బకాయిలు చెల్లించే వరకు పోరాటం ఆపేది లేదు

చొప్పదండి,ప్రభాతవార్త:



ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని డిగ్రీ కళాశాలల బంధుకు పిలుపును ఇస్తే బుధవారం ఉదయం ఆరు గంటలకి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ల కు తరలించడం బాధాకరమని, విద్యార్థుల కోసం పోరాటం చేస్తున్న తమను అణిచివేసే ధోరణిలో ప్రవర్తించడం తగదని ఇప్పటికైనా విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి బకాయిలన్నీ చెల్లించాలని భారత రాష్ట్ర సమితి యువజన విభాగం నియోజకవర్గ ఇన్చార్జ్ బంధారపు అజయ్ కుమార్ గౌడ్, మండల అధ్యక్షుడు మారం యువరాజ్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రావణ్, పెద్దల్లి అనిల్ లు కోరారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులను చదువుకు దూరం చేయడమే లక్ష ్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వానికి నిజంగా పేద విద్యార్థుల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు. కావాలని కోర్టు ద్వారా విద్యార్థులనే డబ్బు చెల్లించుకోవాలని చెప్పించడం బాధాకరమని వెంటనే విద్యార్థులకు సంబంధించిన బకాయిలను కళాశాలకు చెల్లించాలని కోరారు.

## పేకాట రాయుళ్ల పట్టివేత

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలంలోని మధుర నగర్ గ్రామంలో పేకాట ఆడుతున్న రన్న సమాచారం మేరకు గంగాధర ఎస్సై వంశీకృష్ణ పోలీస్ సిబ్బందితో కలిసి మధుర నగర్ లోని ఒక ఇంట్లో రైడ్ చేయగా ఆరుగురు పేకాట ఆడుతూ దొరికారు వారిని విచారించగా మంగపేట గ్రామానికి చెందిన మల్యాల కొమురయ్య,మహమ్మద్ జాకీర్, కార్తీక్ రెడ్డి,మల్యాల నరసయ్య మధుర నగర్ కు చెందిన కుంచాల ఏడుకొండలు, ముద్రగోల తిరుపతి,నుండి 15,590 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని గంగాధర ఎస్సైవంశీ కృష్ణ తెలిపారు

# వేములవాడ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తాం

### వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

### మునిసిపల్ సాధారణ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త**



వేములవాడ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి ధ్యేయంగా తమ పాలకవర్గం పనిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు మున్సిపల్ సాధారణ సమావేశం చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన బుధవారం జరిగింది



ఈ సమావేశంలో మొత్తం 34 అంశాలు ప్రవేశ పెట్టగా అన్ని అంశాలను పాలక వర్గం ఆమోదించిందనీ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో మిగిలిపోయిన అన్ని అభివృద్ధి పనులను తమ పాలకవర్గం పూర్తి చేస్తుందని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నిధులు సాధించి అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ సమావేశంలో కమిషనర్ కె సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్ మేనేజర్ సంపత్ రెడ్డి తోపాటు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు




# నమిలిగుండుపల్లిలో యువతకు క్రికెట్ జెర్సీల పంపిణీ

### సర్పంచ్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ యువతకు క్రికెట్ జెర్సీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువకుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో జెర్సీలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ యువత క్రీడలలో ప్రతిభ చూపి గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు. జెర్సీలు అందుకున్న యువత ఆనందం వ్యక్తం చేశారు.

# పంచాయతీ అండ.. చీర సారే ఒడినిండా!

### పెళ్లికూతుళ్ళకు పాలకవర్గం చీర సారె అందించే కార్యక్రమం

### సుద్దాలలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాలకవర్గం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

పెళ్లిళ్లు చేసుకుని అత్తారింటికి వెళ్లే ఆడపడుచులకు కుటుంబ పెద్ద దిక్కుగా తాము కూడా నిలుస్తామని గ్రామపంచాయతీ కాలక పాలకవర్గం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పెళ్లి చేసుకొని అత్తారింటికి వెళ్లే పెళ్లికూతురులకు పెళ్లి పందిరిలోనే చీర సారి గాజులు కుంకుమ పసుపు ఒడి బియ్యం తో పాటు మ్యారేజ్ సర్టిఫికెట్ అందించేందుకు సర్పంచ్ కుంటేల్లి నాగరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి నాంది పలికారు. ప్రతి పెళ్లి వేడుకలో గ్రామ పంచాయతీ తరఫున పట్టు చీర, గాజులు, పసుపు-కుంకుమ



వివాహ ధ్రువీకరణ పత్రం అందిస్తూ ఆడపడుచుల జీవితంలో ఒక మధురమైన జ్ఞాపకంగా నిలవాలని పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో పాటు బుధ వారం సుద్దాల గ్రామంలో జరిగిన దాది మల్లేశం కూ తురు వివాహంలో చీరసారే సర్పంచి నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమం చేపట్టిన పాలకవర్గానికి గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి వార్డు సభ్యులు బుర్ర రమేష్, కనక సిద్ధిరాములు, నీరటి వంశీ, కుంటెల్లి జమున పర్శరాములు, ఉప్పుల మమత గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**ప్రభాతవార్త కోనరావుపేట:**



కోనరావుపేట, ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాల్లో మోడల్ స్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థి బి విజయ్ 573 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచినట్లు మురళి నాయక్ తెలిపారు. కోనరావుపేట మండలంలో 449 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 441 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 98.27శాతం సాధించారు. జె వరుణ్ 570 మార్కులు సాధించి ద్వితీయ మండల్ టాపర్గా నిలిచారు. మండలంలో 15 పాఠశాలలు ఉండగా, 10 పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించారు.

# పదవ తరగతి ఫలితాల్లో 98 7శాతం ఉత్తీర్ణత

### మండల టాపర్ గా మూడపల్లి విద్యార్థిని

**చందుర్తి ఏప్రిల్ 29: ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో చందుర్తి మండలం లో 98.7!! ఉత్తీర్ణత సాధించగా, తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలో 100!! ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. మండలంలోని 11 ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల్లో నుండి 224 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 221 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 100!! ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. మూడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బైరగోని శ్రీ చరిత 568 మార్కులతో మండల టాపర్ గా నిలువగా, చందుర్తి మండల కేంద్రంలోని కేజీబీ విద్యాలయం కు చెందిన ఏ దీపిక 565 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. మండలంలోని బండపల్లి చందుర్తి, ఎన్గల్, జోగాపూర్, లింగంపేట, మల్యాల, నర్సింగాపూర్, సనుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, చందుర్తి కేజీబీ విద్యాలయం 100!! ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు, వార్డు సభ్యులు రామిని సాయి అభినందించారు.




# నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**చందుర్తి, ప్రభాతవార్త** నిరుపేదల సొంతింటి కళలను ప్రజా ప్రభుత్వం సహకారం చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, బుధవారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, నిరుపేదల సంక్షేమానికి రూ,,5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు,. తమకు గృహం మంజూరు చేసి గృహప్రవేశానికి హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు గోట్టే ప్రభాకర్,, ముస్కు ముకుంద రెడ్డి, సంతపురి బాలు, నేతికుంట జలపతి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కొప్పుల బుధవారం మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మ్యాదరి రమేష్ కుమారుడు మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటన పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కోమల్ల పోషవ్వను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తగిన వైద్య చికిత్స తీసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి కొప్పుల చూపిన ఆత్మీయత, పరామర్శ బాధిత కుటుంబాలకు ఓదార్పునిచ్చింది.

# సీతారామ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

### -రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చందుర్తి / ప్రభాతవార్త:** సీతారామ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలం అనంత పల్లి గ్రామంలోని బుధవారం శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారుఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. స్వామి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, గ్రామ సర్పంచి చిలకబాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి, దేవ స్వామి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నిరుపేద వివాహానికి 1,73, 200 ఆర్థిక సహాయం అందజేత

### దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజా ప్రతినిధులు



**చందుర్తి / ప్రభాతవార్త** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య పద్మ కూతురు రుచిత వివాహానికి గ్రామ మాజీ సర్పంచులు కొమ్ము రమేష్, అంబిరి కల్పన నరేష్ సహకారంతో దాతలు 1,73,200 ఆర్థిక సహాయాన్ని సేకరించి వివాహానికి అందజేశారు, మాజీ సర్పంచులతోపాటు కిష్టంపేట గ్రామ యువత సోషల్ మీడియా ద్వారా నిరుపేద కుటుంబం వివరాలను ప్రకటించడంతో దాతలు ముందుకు వచ్చి పెళ్లికి సహకరించారు, రుచిత తండ్రి నర్సయ్య గత సంవత్సరం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా తల్లి పద్మ మానసికంగా అనారోగ్యానికి గురి కావడంతో నిరుపేద పెళ్లి చేయడానికి ఇబ్బందులు తలెత్తాయి, దీంతో గ్రామస్తులు విరాళాలు సేకరించి పెళ్లి కి సంబంధించిన వస్తువులను సమకూర్చి బుధవారం వివాహాన్ని జరిపించారు, నిరుపేద వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన దాతలకు ఉపసర్పంచి అంబిరి మంజుల మహేష్, మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, అంబిరి నరేష్ దళిత సంఘం అధ్యక్షులు గసికంటి రాములు, నాయకులు గంగు శ్రీనివాస్, బైరగోని గోపి గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# చందుర్తి సిఐకి డీఎస్పీగా పదోన్నతి

**చందుర్తి/ ప్రభాతవార్త:**



చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లకు డీఎస్పీగా పదోన్నతి లభించింది, 1996 బ్యాచ్ కు చెందిన వెంకటేశ్వర్లు కోనరావుపేట, ధర్మారం, వరంగల్ జిల్లాలో ఎస్ఐగా పనిచేశారు, సీఐగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లు జగిత్యాల ఎస్ బి లో పనిచేస్తుండగా చందుర్తికి బదిలీపై వచ్చారు, రెండు సంవత్సరాల పాటు చందుర్తి సిఐగా పనిచేసిన వెంకటేశ్వర్లు శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్ర పోషించాడు, విధి నిర్వహణలో ప్రతిభ కనబరచడంతో జిల్లా ఉన్నతాధికారుల నుండి ప్రశంస పత్రాలు అందుకున్నారు, డీఎస్పీగా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లను చందుర్తి మండల ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది అభినందించారు.

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:

జిల్లాలో నాణ్యమైన ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. బుధవారం మంథనిలోని వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మంది హమాలీ కార్మికులను సమకూర్చి వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, నీడ, విశ్రాంతి



సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, డిఆర్డిఓ కాలిందిని, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతిలో సత్తా చాటిన కాకతీయ పాఠశాల విద్యార్థులు

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత

మంథని రూరల్ ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫలితాల్లో మొత్తం 29 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకొచ్చారు. విద్యార్థులలో డి. ఆరాధ్య 577 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలవగా, వి. శ్రీనిత 576 ఎస్. హర్ష శ్రీ మరియు డి. గాయత్రి ఇద్దరూ 572 మార్కులు సాధించారు. తదుపరి టీ. శ్రీనిధి 562, జి. అలేఖ్య, సాయి చందు 555, ధన శ్రీ, ధనుష్ చంద్ర 553 మార్కులు సాధించారు. ప్రణీత 546, సహస్ర 543, చరణ్ తేజ్, అంజలి 540, మనీష్, జగదీష్ 539, సుదీక్ష 538, అర్జున్ 536, ప్రిదిమ 535, వెన్నెల 532, శ్రీవల్లి 531 మార్కులు సాధించారు. అలాగే జేశ్వంత్ 528, ఫహద్ ఖాన్ 525, అభిరామ్ 521, రిష్వాన్ 519, వరుణ్ 517, చిరుత 514, కార్తీక్ 510, వర్ష 509, శరణ్య 504 మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, ఈ అద్భుత విజయానికి విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో వారు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వీరగోని సంతోష్ గృహప్రవేశ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారునికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కం ప్రభాకర్, ఆకోజ్ అశోక్, మూగ రవీందర్, వీరగోని తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు వీరగోని అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబటి కుమార్ యాదవ్, వీరగోని అనిల్ పాల్గొన్నారు.

# రహదారులపై ధాన్యం పోస్తే చట్టపరమైన చర్యలు

ముత్తారం ఎస్.ఐ ఎన్.రవికుమార్



**ముత్తారం, ప్రభాతవార్త:** రహదారులపై ధాన్యం పోస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ముత్తారం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎన్.రవికుమార్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని రైతులకు, గ్రామస్తులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి కోతల సీజన్ కావడంతో రైతులు రహదారులపై వరి ధాన్యం పోయడం వల్ల తరచూ రోడ్డు ప్రమా దాలు జరుగుతున్నాయని, దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రహదారులపై ధాన్యం పోసిన వారికి నోటీసులు జారీ చేస్తామని, ప్రమాదాలకు కారణమైన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# దుబ్బపల్లిలో మద్యపాన నిషేధం

మద్యం విక్రయాలు చేస్తే రూ.50 వేల జరిమానా

గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం

పంచాయితీ తీర్మానాన్ని స్వాగతిస్తున్న ప్రజలు



మంథని ప్రభాతవార్త:

గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి పగలు రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయాలు చేస్తుండడంతో గ్రామ ప్రజలు మద్యం మత్తులో అప్పుల ఊగుల్లోకి కూరుకుపోయి కుటుంబాలు రోడ్డు పాలు అవుతుండటంతో మండలంలోని దుబ్బపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు తీసుకున్న నిర్ణయం గ్రామ ప్రజలతో పాటు మండలంలోని ప్రజలు అభినందిస్తున్నారు. దుబ్బ పల్లి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించరాదని అదేవిధంగా గ్రామంలో యువత గంజాయి గుట్కాలు సిగరెట్లు తాగడం కానీ విక్రయించడం కానీ చేయటాన్ని నిషేధిస్తూ పంచాయతీలో తీర్మానం చేశారు. ఏప్రిల్ 2 వ తేదీన జరిగిన గ్రామ సభలో బెల్ట్ షాపులు, గుట్కా, గంజాయి నిషేధిత చేస్తూ అమ్మడం కానీ కొనడం కానీ చట్ట రిత్యా నేరమని పేర్కొంటూ అంబేద్కర్ జయంతి ఐన ఏప్రిల్ 14వ తేదీ ఏప్రిల్ నుండి నిషేధిస్తు తీర్మానాన్ని గ్రామంలో అమలు పరిచారు. ప్రజల సమక్షంలో తీర్మానం చేసిన ప్రతిని ఎక్సైజ్ అధికారులకు పోలీస్ అధికారులకు అందించారు. కాగా దుబ్బ పల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాన్ని మండలంలోని అధికారులతో పాటు ప్రజలు స్వాగతిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎరవెల్లి కృష్ణవేణి నరేష్ రావు మాట్లాడుతూ దుబ్బ పల్లి గ్రామంలోబెల్ట్ షాపులు గాని గంజాయి గానీ, గుట్కాలు గానీ అమ్మినచో, దొరికిన వారి దగ్గర నుండి రూ.50 వేల రూపాయల జరిమానాతో దొరక పట్టించిన వారికి రూ.5 వేల నజరానా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. దుబ్బ పల్లి గ్రామాన్ని బెల్ట్ షాపు రహిత గ్రామంగా ఏర్పాటు చేసే విధంగా చేస్తామన్నారు.

# బేగంపేటలో మట్టి తవ్వకాలపై అధికారులకు ఫిర్యాదు

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలో అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సర్పంచ్ మంతెన చంటి బుధవారం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా తవ్వకాలు కొనసాగుతున్నాయనిఈ తవ్వకాల వల్ల రహదారులు దెబ్బతింటున్నాయని, దుమ్ము ధూళితో గ్రామం నిండిపోతుందని వెంటనే నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ మట్టి తవ్వకాల వల్ల దుమ్ము ధూళితో గ్రామ ప్రజల అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు అనారోగ్య బారిన పడుతున్నారని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారని వెంటనే మట్టి తవ్వకాలను నిలిపివేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.




# ఓడేడు మీదుగా రెండు ట్రిప్పుల బస్సు నడిపించాలి

పరకాల డిపో మేనేజర్‌కు ఓడేడు సర్పంచ్

పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి వినతి

**ముత్తారం, ప్రభాతవార్త:** పరకాల నుండి ముత్తారం మండలం ఓడేడు మీదుగా కాల్వపల్లి వరకు రెండు ట్రిప్పులు బస్సు నడిపించాలని ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం పరకాల పట్టణం లోని ఆర్టీసీ డిపో కార్యాలయంలో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామ ప్రజలు, విద్యార్థులు రవాణా సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను వివరించారు. దీనికి డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి, త్వరలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటలక్ష్మి గార్డెన్‌లో కాజీపల్లి గ్రామానికి చెందిన భాషవేన శంకర్ యాదవ్ మోనికల వివాహ వేడుకలు జరిగాయి. అదేవిధంగా లక్కారం గ్రామంలో సంకె శంకర్ కుమార్తె మమత సురేష్‌ల వివాహ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు బి.ఆర్.ఎస్ నాయకులున్నారు.

# పదో తరగతి ఫలితాల్లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మంథని రూరల్ ప్రభాతవార్త :







పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మంథని పట్టణం లోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో పాఠశాల విద్యార్థి సి.హెచ్. అశ్వీష్వర్ కు 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. అలాగే టి. పూజ శ్రీ 578 మార్కులు, వి. అశ్విత్ 573 మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో మొత్తం 26 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అదేవిధంగా పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత నమోదు చేసి మరోసారి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారికి మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయ బృందం, సహకరించిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపాల్ యాజమాన్యం అభినందనలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల గ్రామంలో సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వనజ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు పనిచేస్తుం డగా ఎండ వేడిమి తట్టుకునేందుకు ఎక్కువ నీరు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, కార్యదర్శి నవీన్ కుమార్, మేటి తిరుపతి, సిబ్బంది నరేష్, రాము తదితరులు పాల్గొంనారు.

## ఎస్ఎస్‌సిలో 98.71 శాతం ఉత్తీర్ణత

-మండల టాపర్‌గా అక్షిత

పెగడపల్లి, ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 98.71 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని 232 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 229 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందినట్టు మండల విద్యాధికారి సులోచన తెలిపారు. 113 మంది బాలురలో 110 మంది, 119 మంది బాలికలకు గాను 119 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల స్థాయిలో జడ్పీహెచ్ఎస్ నామాపూర్ స్కూలుకు చెందిన డి అక్షిత 537 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది, రెండవ స్థానంలో సుద్ద పెల్లి పాఠశాలకు చెందిన దినేష్ 531 మార్కులు సాధించారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని అక్షితను, రెండవ స్థానంలో నిలిచిన దినేష్ ను మండల తాసిల్దార్ నిజాముద్దీన్, విద్యాధికారి సులోచన, నామాపూర్ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ అభినందించారు.

## పది పరీక్ష ఫలితాల్లో 99.6శాతం ఉత్తీర్ణత

ధర్మపురి, ప్రభాతవార్త





పదవ తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం ప్రకటించగా, ధర్మపురి మండలానికి సంబంధించి 99.6శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 647 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 645 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అలాగే ధర్మపురిలోని మైనార్టీ బాలికల పాఠశాలకు చెందిన ఉమయ్య తరుణం అనే విద్యార్థిని 583 మార్కులు సాధించి మండల్ టాపర్ గా నిలిచింది. మగ్గిడి లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని చైత్ర 570 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే కొన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సంద ర్భంగా ఎంఈఓ సీతాలక్ష్మితో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ధర్మపురి, ప్రభాతవార్త:




యువకులు, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ధర్మపురి రెండవ ఎస్సై రవీందర్ అన్నారు. మండలంలోని రాయపట్నం గ్రామంలోని జంక్షన్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో మత్తు పదార్థాలను అలవాటు చేసుకోకూడదని, ఇట్టి విషయంలో తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుడికి వైభవంగా లక్ష తులసి అర్చన

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న స్వామివారి నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం అర్చకులు వేదపండితులు స్వామి వారికి లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి శోడశోపచార పూజలు, పంచోపనిషత్ లతో రుద్రాభిషేకం, సప్త హారతులు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో పాటు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి, ప్రభాతవార్త :





బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలకు హాజరైన 391 మంది విద్యార్థుల్లో 387 మంది ఉత్తీర్ణత సాధించి మొత్తం 99 శాతం ఫలితాలు నమోదు కావడం విశేషం. మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాయి. ముఖ్యంగా పెగడపల్లి మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో 69 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. అలాగే కేజీబీవీలో చదువుతున్న 21 మంది, మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. 600 మార్కులకు గాను ఎంజేపి పాఠశాల విద్యార్థిని బోయపల్లి సంకీర్తన 580 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది, జెడ్పీహెచ్ ఎస్ రంగదాముని పల్లె గుంటకుల రిషిత 576 మార్కులు, మోడల్ స్కూల్ విద్యార్థిని సిహెచ్ వైష్ణవి 572 మార్కులు, బి కీర్తి 564, బి రసజ్ఞ 563 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతున్నదని మరోసారి నిరూపించాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చెరుకు రాజన్న మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ఎంజేపీ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సుంకరి రవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి పద్మ విద్యార్థులను అభినందించారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి



**ధర్మపురి, ప్రభాతవార్త.** ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు వివిధ కారణాలతో ఇటీవల మరణించగా మృతుల కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బుధవారం బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. మండలంలోని తుమ్మెనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షెకెల్లి సత్తమ్మ, రాజారం గ్రామానికి చెందిన జెల్ల జమున, నేరెళ్ల గ్రామానికి చెందిన పాల బాజయ్య లు వివిధ కారణాలతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ వెంట స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న నాయకులు

**ఓదెల, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్ పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఒల్లాల ప్రమీల రాజయ్య దంపతుల నూతన గృహ ప్రవేశానికి హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులను శాలువాతో సన్మానించినారు. సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ఉప సర్పంచ్ గోపతి శ్రీలత, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ తీర్థాల వీరన్న ఉప సర్పంచ్ శ్రీలత కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రేమ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్ మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, వార్డ్ సభ్యులు గొర్ల శ్రీనివాస్ , మాజీ వార్డ్ సభ్యులు చింతం కుమార స్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## ప్రభంజనం సృష్టించిన శ్రీ గ్లోబల్ హై స్కూల్

బుగ్గారం ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో శ్రీ గ్లోబల్ హై స్కూల్ బుగ్గారం పాఠశాల నుండి 25 విద్యార్థులు హాజరు కాగా 24 మంది విద్యార్థులు 500 పైగా అత్యధికంగా పోతు తేజస్554, కప్పల సాయి హర్ష551, గొల్లపల్లి సృజన్ 547, మాదాసు శివ సాయి 542, గోలి మనుష 540 , కట్ట సాత్విక 538, మసర్తి రిషిత 538 మార్కులు సాధించారు అని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ నక్కరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని హర్షం వ్యక్త చేశారు.

## పది లో వంద శాతం ఫలితాలు

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండలంలో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. మండ లంలో 121 మంది ప్రభుత్వ, 25 మంది ప్రైవేట్ మొత్తం146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా మొత్తం 146 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన టి. అభినయ 564 మార్కులు, కె. దీక్షి త 563 అత్యధిక మార్కు లు సాధించి మండల టాపర్లు గా నిలిచినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య బుధవారం గ్రామ సర్పంచ్ దండవేణి సత్తవ్వతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆరుంగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకూడదని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, దమ్మన్నపేట గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వెంగళాయిపేట లో చలివేంద్రం ప్రారంభం

**ప్రభాతవార్త, పెగడపల్లి:** మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మోకిన పెల్లి గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. చలివేంద్రం ద్వారా ప్రయాణికులు, వృద్ధులు, పిల్లలు అందరూ చల్లని నీరు తాగి ఉపశమనం పొందుతారు అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుంచె రాజేందర్, కార్యదర్శి కిరణ్ బాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో సభ్యులు తోట మల్లేశం, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యార్థుల విజయ దుందుభి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:







విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలను రూపొందిస్తూ వారిని సంచలనాత్మక విజయాలను నమోదు చేసే విధంగా ప్రోత్సాహం అందిస్తూ, వారి కలలను సహకారం చేస్తున్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ ప్రాంగణంలో విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించడంతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.. పదవ తరగతి ఫలితాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం పై చేయి సాధించడమే కాకుండా అద్భుతమైన ఫలితాలను సాధించడం అల్ఫోర్స్ విద్యా విధానానికి ఒక గొప్ప ప్రతికాని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా కృషి చేస్తూ తరగతి గదిలో బోధించినటువంటి విషయాలు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ అద్భుతమైనటువంటి ఫలితాలు వైపు పయనించాలని సూచించారు.అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఆర్.సాత్విక్ 589 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడని,ఓ.ఆద్య, టి.రాజు, బి.అక్షిత్ రెడ్డి 588 మార్కులు సాధించారన్నారు. 1274 మంది విద్యార్థులకు 1026 విద్యార్థులు 500 మార్కులు పైన సాధించడం స్ఫూర్తిదాయకమని చెప్పారు. 48 మంది విద్యార్థులు 580 మార్కులు పైగా సాధించారని, 334 మంది విద్యార్థులు 560 మార్కులు పైగా సాధించడం గొప్ప విషయమని హర్షం వ్యక్తం చేశారు.అద్భుతమైన విజయాల సాధనకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అనునిత్యం వారి పిల్లలకు ప్రోత్సాహం అందిస్తూ లక్ష్యాల వైపు పయనించే విధంగా ప్రోత్సహిస్తున్నటువంటి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు విద్యా ర్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అత్యంత నాణ్యమైన విద్యను అందిస్తున్నందుకు, అద్భుతమైనటువంటి ఫలితాలను సాధింపచేసినందుకు నరేందర్ రెడ్డినీ తల్లిదండ్రులు ప్రశంసిస్తూ అభినందించి,ఘనంగా సత్కరించారు.

# పది ఫలితాల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



పదవ తరగతి ఫలితాలలో కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. పారమిత విద్యాసంస్థ స్థాపించి 30 సంవత్సరాలైన సందర్భంగా ఈ అత్యుత్తమ ఫలితాలు యాజమాన్యానికి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఆనందాన్ని ఇచ్చినట్లు ఒక ప్రకటనలో స్కూల్ యాజమాన్యం పేర్కొంది.ఈ ఫలితాలు పారమిత ఒకే ఒక స్టేట్ బోర్డు బ్రాంచ్‌కు సంబంధించినన్నారు.పారమిత స్థాపించిన మొదటి నుండి ప్రతి యొక్క విద్యార్థి ప్రతిభను మెరుగుదిద్దడం పాఠశాల యొక్క సిద్ధాంతమని తెలిపారు.100 శాతం ఉత్తీర్ణత సాధించామని పేర్కొన్నారు. ఫలితాలలో రాచమల్ల ఆధ్య 583 మార్కులు,రామక కార్తికేయ 583,గట్టు సంప్రీతి 582 మార్కులు సాధించగా 84 మంది విద్యార్థులు 90శాతం పైగా, 173 మంది విద్యార్థులు 80శాతం పైగా,198 మంది విద్యార్థులు 70శాతం పైగా, 99 మంది విద్యార్థులు 60శాతం పైగా మార్కులు సాధించినట్లు వెల్లడించారు.ఫలితాలలో గణిత, సాంఘీక శాస్త్రం,తెలుగు లో 100 కు వంద మార్కులు..ఆంగ్లం,సామాన్య శాస్త్రంలో 99, హిందీలో 98 మార్కులు సబ్జెక్టు వారిగా అత్యధిక మార్కులు విద్యార్థులు సాధించారనీ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పారమిత విధ్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రస్మిత, వినోదరావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ,కవిత,సమన్వయకర్త శ్రీనాథ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.పాఠశాలకు ఉత్తమ సహకారాన్ని అందించిన తల్లిదండ్రులకు ఛైర్మన్ ఇనుగంటి ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేసారు.

## పది ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు 2026 పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ తెలిపారు.క్రమశిక్షణతో కూడిన విద్య,ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణతోనే ఈ ఘనవిజయం సాధ్యమైందన్నారు.పలితాలు సాధించిన విద్యార్థుల వివరాలు వెల్లడించారు..అందులోఎం. మధుశ్రీ 583 మార్కులతో టాపర్‌గా నిలిచిందన్నారు.అదేవిధంగాఎం.మధుశ్రీ 583,కె. వేణు 581,కె. శశ్విత 557,ఎన్. అంజలి 554,ఎస్. లక్ష్మి ప్రసాద్ 546,ఏ. కాజల్ 523,వికాస్ రాజ్ 517,సాత్విక్ 509,హర్షిత 505 మార్కులు సాధించారనీ తెలిపారు..మొత్తంగా 22 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 9 మంది విద్యార్థులకు 500 పైచిలుకు మార్కులతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. విద్యార్థుల కష్టానికి, ఉపాధ్యాయుల బోధనా పటిమకు ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను,వారికి సహకరించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ గున్నాల అర్చన,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు..




## పది ఫలితాలలో భగవతి,ఆర్విన్ ట్రీ విద్యార్థుల విజయకేతనం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



పదవ తరగతి పరీక్షల ఫలితాలలో భగవతి,ఆర్విన్ ట్రీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారనీ స్కూల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు..వైష్ణవి 581 మార్కులతో,వి. పర్ణిక లు 579 మార్కులతో విజయ దుందుభి మోగించారనీ తెలిపారు.మొత్తం 53 మంది విద్యార్థులకు గాను 39 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారని పాఠశాలల ఛైర్మన్ బి.రమణ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ రమణ రావు,డైరెక్టర్ బి.విజయ లక్ష్మి పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించి, అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కళాశాల జీవితంలో కూడా మరెన్నో విజయాలను పొందుతూ వారి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ప్రతాప్ సి.రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్స్ రామ్ మోహన్ రావు, జాయిస్ లు విద్యార్థులకు,ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి ఫలితాల్లో గాయత్రీ విద్యానికేతన్ ప్రభంజనం

### -వంద శాతం ఉత్తీర్ణతతో ఘన విజయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాలలో స్థానిక పెద్దపల్లి పట్టణంలోని గాయత్రీ విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, 100 శాతం ఉత్తీర్ణతతో ఘన విజయం సాధించారు. ఈ విద్యా సంవత్సరం పరీక్షలకు హాజరైన మొత్తం 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై పాఠశాల కీర్తిని చాటారు. పాఠశాల విద్యార్థులలో బి. వీక్షిత్ 583 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, నూర్ ఫాతిమా (582), పి. సుబీక్షన్ (581), బి. గీతిక (579), అమీమా తస్రీన్ (578), జే. సాహితీ ప్రియ (575), జి. అశ్విత్ కౌండిన్య (575), ఎన్. హరిని (572), యు. చక్రిక (571), మరియు సిహెచ్. లయవర్ధిని (571) మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు.విషయాల వారీగా చూస్తే, గణితంలో ముగ్గురు విద్యార్థులు 100కు 100 మార్కులు సాధించగా, 25 మంది విద్యార్థులు 90 కంటే ఎక్కువ మార్కులు పొందడం విశేషం. ముఖ్యంగా భూసారపు వీక్షిత్ తెలుగు సబ్జెక్టులో 100కు 100 మార్కులు సాధించడం పాఠశాలకు గర్వకారణమని సంస్థ ఛైర్మన్ అల్లంకి శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం విద్యార్థులలో 36 మంది 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల స్థాయిని మరో మెట్టు ఎక్కించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారికి వెన్నంటి ఉన్న తల్లిదండ్రులను మరియు నిరంతరం శ్రమించిన ఉపాధ్యాయ బృందాన్ని సంస్థ ఛైర్మన్ అల్లంకి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక హృదయపూర్వకముగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సృజన, గౌసియా, లింగేశ్వర్, రాజ్ కుమార్, సదానందం, సంయుక్త, మహేష్, రిజ్వాన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో అచీవర్స్ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




కరీంనగర్ కోతి రాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారనీ స్కూల్ యాజమాన్యం పేర్కొన్నారు. 600 మార్కులకు గాను 578,575 మార్కులు సాధించి వరుసగా 4వ సారి 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 39 మంది విద్యార్థులకు గాను 24మంది విద్యార్థులు 500 కంటే ఎక్కువ మార్కులు సాధించారనీ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ పల్లవిలు సన్మానించి,అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగిత్యాల లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా జ్యోతి లక్ష్మణ్ ఎన్నిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎన్నిక కావడం సందర్భంగా అభినందనలు వెల్లువెత్తు తున్నాయి.సమాజ సేవలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం క్లబ్ కార్యకలాపాలకు కొత్త దిశను తీసుకువస్తుందని పలువురు పేర్కొన్నారు. ప్రజలకు చేరువగా సేవా కార్యక్రమాలను మరింత విస్తరించగల సామర్థ్యం ఆమెకు ఉందని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రతినిధులు, నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా అమలు చేస్తారని నమ్మకం వ్యక్తం చేశారు.

## స్వీపర్ సానిటైజర్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి వినతి

రామగిరి ప్రభాతవార్త:



మంథని జెఎన్టి యు కాలేజీలో స్వీపర్ మరియు సానిటైజర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కు మహిళ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పెరిగిన వీ డి ఏ (వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్)ను ఇప్పటివరకు చెల్లించకపోవడం దురదృష్టకరమని తక్కువ వేతనాలతో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు రావలసిన హక్కులను కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి కార్మికుల సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారుఈ కార్యక్రమం లో ఐఎన్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న తోపాటు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## వేసవి కాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన జి.యం.లు

రామగిరి ప్రభాతవార్త



వేసవికాల ఉచిత క్రీడా శిక్షణా శిబిరాన్ని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 202627 సంవత్సరానికి గాను స్థానిక రాణి రుద్రమదేవి క్రీడాప్రాంగణం నందు 18 సంవత్సరాల లోపు ఉన్న సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం నిర్వహించనున్న వేసవికాల ఉచిత క్రీడ శిక్షణ శిబిరాన్ని బుధవారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీరక దారుఢ్యం కోసమే కాకుండా, మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడతాయని అన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా సింగరేణి సంస్థ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఉద్యోగుల కోసమే కాకుండా వారి పిల్లల కోసం కూడా ఇలాంటి కార్యక్రమాలు గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

### ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి

### గుండారం ఐకెపి సెంటర్, ఎన్.ఆర్.ఈజీ.ఎస్ (ఎస్సారెస్పీ కెనాల్) పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**రామగిరి ప్రభాతవార్త** జిల్లాలో నాణ్యమైన ధాన్యం సేకరణను



వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.కమాన్‌పూర్ మండలంలోని గుండారం ఐకెపి సెంటర్‌ను, ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ధాన్యం సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మంది హమాలీ కార్మికులను సమకూర్చి వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాళిందిని, ఎంపీడీవో ప్రియాంక, ఏపీవో లావణ్య, సర్పంచ్ జంగిల్ పోశాలు ఉప సర్పంచ్ రాజేందర్ , సిబ్బంది ఉన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ముత్తారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

### మండల వ్యాప్తంగా 94 శాతం ఉత్తీర్ణత నమోదు

**ముత్తారం, ప్రభాతవార్త:** పది ఫలితాల్లో ముత్తారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ముత్తారం మండల విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మండల వ్యాప్తంగా మొత్తం 233 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 219 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాల్లో బాలికలు 98 శాతంతో ముందంజలో ఉండగా, బాలురు 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సరస్వతి విద్యాలయం 100 శాతం ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలిచాయి. దరియాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని సిహెచ్.మాధురి 539 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, అదే పాఠశాలకు చెందిన ఎ.సంజన 522 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. పోతారం పాఠశాల విద్యార్థి ఈ.అజయ్ కుమార్ 525 మార్కులు, కస్తూరిబా పాఠశాల విద్యార్థిని పి.రేష్మ 524 మార్కులు, జి.రక్షిత 521 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. మిగిలిన పాఠశాలల్లో అడవి శ్రీరాంపూర్ 93.8 శాతం, ముత్తారం మెయిన్ స్కూల్ 80 శాతం, ఓడేడు 76.9 శాతం, ఖమ్మంపల్లి 75 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటుకు దీటుగా రాణించడం అభినందనీయమని విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## గవర్నమెంట్ ప్లీడర్ శ్రావణ్ కుమార్‌కు కలసిన మాజీ సర్పంచ్

రామగిరి ప్రభాతవార్త



తెలంగాణ హైకోర్టులో నూతనంగా ఎన్నికైన సెక్రటరీ మరియు గవర్నమెంట్ ప్లీడర్ శ్రావణ్ కుమార్ ను మాజీ సర్పంచ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు బుద్ధార్తి నవీన్, అర్జున్, చైతన్య, హిమబాల ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామయ్యపల్లె (బుధవారం పేట) గ్రామానికి సంబంధించిన సమస్యలు గ్రామ అభివృద్ధి కోసం హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన విషయాన్ని బుచ్చయ్య పటేల్ వారికి తెలుపగా గ్రామ ప్రజలకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి కొనసాగిస్తానని వారు పేర్కొన్నారు.

## గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

రామగిరి ప్రభాతవార్త

రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులతో బుధవారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు.ఈ సమావేశంలో సెంటినరీ కాలనీ లోని సూపర్ బజార్ ఏరియాలో ఖాళీగా ఉన్న రూము లను కంపెనీలో రిటైర్మెంట్ అయిన వారికి కేటాయించడం, సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడ ప్రాంగణం లో ఎర్ర మట్టిని పోయడం, ఐరన్ స్టేజ్ నీ సి.ఈ.ఆర్ క్లబ్ ముందుకు మార్చడం, వి.టి.సి లో ఉద్యోగులు కూర్చోడానికి పూర్తి స్థాయిలో ఫర్నీచర్ ఏర్పాటు చేయడం, కాలనీ లోని అంతర్గత రోడ్ల మరమ్మతులు చేయడం, మిగిలిన క్వార్టర్స్ బ్లాక్ లకు కూడా పెయింట్ వేయడం, సెక్యూరిటీ కార్యాలయం, ఓసిపి2 ఎస్!!డి, ఎలక్ట్రికల్ సెక్షన్ లో ఆర్.ఓ.ప్లాంట్ ను ఏర్పాటు చేయడం, ప్రమోషన్ విధానం లేటు కాకుండా ఇప్పటి వరకు ఉన్న అన్ని ఖాళీలను భర్తీ చేయడం, స్క్రాప్ యార్డ్ ను ఏర్పాటు చేయడం, ఓ.సి.పి2 డ్రాగ్ లైన్, స్పెడర్స్, క్రషర్ లను పని విధానం లోకి తీసుకోవడం లేదా వాటిని అమ్మడం, వేసవి కాలంలో ఎండ తేవ్రత ఎక్కువ ఉండడంతో భారీ యంత్రాలలో ఎ.సి.లు పనిచేయడం లేదని సదరు కాంట్రాక్టర్ కు తెలియ జేయడం, ఓ సి పి2 క్యాంటీన్, ఆఫీస్ మొదలగు వాటిలో నీటి సమస్య అధికంగా ఉండడం, జి.టి.హాస్టల్ లోని ఐదు రూములను కార్మికులకు ఇవ్వడం, లాంటి పది అంశాలపై చర్చించారు.

## పది ఫలితాల్లో దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

### ముత్తారం మండల టాపర్‌గా 539 మార్కులతో చిక్కుల మాధురి

**ముత్తారం, ప్రభాతవార్త:** పది ఫలితాల్లో ముత్తారం మండలంలోని



దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ముత్తారం మండల టాపర్‌గా 539 మార్కులతో దర్యాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని చిక్కుల మాధురి విజయ కేతనం ఎగరేసింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముత్తారం మండల విద్యాధికారి నలుమాసు హరి ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల నుండి 9 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించి ఆణిముత్యాల్లా మెరిశారని తెలిపారు. టాపర్లుగా నిలిచిన సి.హెచ్.మాధురి (539), ఎ.సంజన (522), కె తేజశ్రీ (517) మార్కులతో విశిష్ట స్థానంలో నిలిచారని వెల్లడించారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందాన్ని, సహకరించిన తల్లిదండ్రులను మండల విద్యాధికారి, ప్రిన్సిపాల్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.

## యూరియా వాడకం తగ్గించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలి

### వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ టి.అర్చన, డాక్టర్ జె.రాజేష్

### హరిపురం గ్రామ పంచాయతీలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

ముత్తారం, ప్రభాతవార్త:

యూరియా వాడకం తగ్గించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలి అని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ టి.అర్చన, డాక్టర్ జె.రాజేష్ రైతులకు సూచించారు. బుధవారం ముత్తారం మండలం హరిపురం గ్రామ పంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల జగిత్యాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడటం వల్ల సాగు ఖర్చు పెరుగుతుందని, దానిని తగ్గించుకోవాలని కోరారు. పంట మార్పిడి, అంతర పంటలు, ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. శాస్త్రవేత్తల సూచనలు పాటించి రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలని కోరారు.



వ్యవసాయ విస్తరణ అధికారి జి.హారిక మాట్లాడుతూ రైతులు విత్తనాలు, రసాయన మందులు కొనేటప్పుడు రసీదులను భద్రపరుచుకోవాలని తెలిపారు. ఉద్యాన విస్తరణ అధికారి ఎ.రాజశేఖర్ మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులకు సబ్సిడీ రూపంలో విత్తనాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయాలని రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెంగని సమత తిరుపతి, ఏఈఓ హారిక, హెచ్.ఈ.ఓ రాకేష్, వార్డు సభ్యులు ఏజ్ల లత, తిరుపతి, రామంచే స్వరూప రాజేష్, అద్దూరి మోహన్, రైతులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం లో మనోహర్ రెడ్డి

చందుర్తి/ ప్రభాతవార్త



చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు మాజీ ఎంపిపి బైరగోని రమేష్ నాయకులు మోహన్, బొడిగే అనిల్ గౌడ్,ఐతం తిరుపతి, ఐతం మహేష్, స్వర్గం కిరణ్, ఐతం హరీష్, చిలుక దాసు, ఐతం శ్రీకాంత్, ఐతం సాగర్, కంబాల మహేష్, బుర్ర రవి, ఏక్కలదేవి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభతో మెరిసిన హన్మాజీపేట విద్యార్థులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట పి.ఎం.శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి ఫలితాలు విశేష ప్రతిభను చాటాయి. పాఠశాల విద్యార్థులు కృషి, పట్టుదలతో మంచి మార్కులు సాధించి గ్రామానికి గౌరవాన్ని తెచ్చారు.ఈసారి పరీక్షలకు హాజరైన 30 మంది బాలురలో 29 మంది ఉత్తీర్ణులై 97 శాతం ఉత్తీర్ణత సాధించగా, 16 మంది బాలికలు హాజరై అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని సాధించారు. మొత్తం మీద పాఠశాల 98 శాతం ఉత్తీర్ణత నమోదు చేయడం విశేషం.మార్కుల విషయంలో ఎం. వెంకటేశ్ 565 మార్కులతో మొదటి స్థానం, పి. ప్రసాద్ 561 మార్కులతో రెండో స్థానం, ఏ. సాహిత్య 550 మార్కులతో మూడో స్థానం సాధించారు. అదనంగా 17 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్యా సౌకర్యాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వంటి అంశాలు విద్యార్థుల విజయానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా విద్యను అందిస్తున్నాయని ఈ ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయి.విద్యార్థుల విజయానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ప్రధాన కారణమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో పాఠశాల పేరు మండల వ్యాప్తంగా మరింత ప్రఖ్యాతి పొందింది. విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అందరూ ఆకాంక్షి స్తూ అభినందనలు తెలిపారు.

## నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే లోడింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలు పై వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి వరి కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో సమన్వయం చేసుకుంటూ నాణ్యత ప్రమాణాలు పూర్తి చేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో లోడ్ చేయాలని ఆదేశించారు. వాతావ రణంలో మార్పుల కార ణంగా వర్షపాతం అవకాశాలు ఉన్నందున ధాన్యా న్ని ఆలస్యం చేయ కుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షి తంగా నిల్వ చేయాలని తెలిపారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి

చందుర్తి ఎస్సై రమేష్

చందుర్తి / ప్రభాతవార్త



డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి ఎస్ఐ జిల్లెల రమేష్ అన్నారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్, శిశు సంక్షేమ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చందుర్తి మండల కేంద్రంలో బాల భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు, గంజాయి సేవిస్తే అనారోగ్యంతో పాటు వివిధ అనర్థాలకు దారి తీస్తుందన్నారు,18 సంవత్సరాల నిండకుండా బాల్య వివాహాలు చేయరాదన్నారు, బాల్య వివాహాలు జరుగుతే అధికారులకు సమాచారం అందించాలన్నారు, కిశోర బాలికలకు, బాలురకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు, సెల్ ఫోన్ ల కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ పలు అంశాలపై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ క్రాంతి అంగన్వాడి ఉపాధ్యాయులు రాజూరి భూ జ్యోతి, అనసూర్య, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మే 1వ తేదీ నుంచి ఉచిత షటిల్ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు శిక్షకులు, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్య బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ భారత యువ చాంపియన్లను తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఏడాది నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా జగిత్యాల జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరం నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు 14 సంవత్సరాల లోపు బాలబాలికలకు బ్యాడ్మింటన్‌లో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం లో పుల్ల వారి రేణుక ఎల్లమ్మ పట్నాలు బోనాలు జాతర మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దయాళ చంద్రకళ శంకర్,చెట్టే గంగాధర్,ఏనుగుల లావణ్య రాజు,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,కూతురు, శేఖర్,కురుమ సంఘం నాయకులు పుల్ల మల్లయ్య గట్టు రాజు గంగమల్లయ్య చెట్టే భార్గవ్ కోరే గంగాధర్ కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ

## పురుషోత్తంకు డీఎస్పీగా పదోన్నతి

**బెజ్జూర్ నుంచి డీఎస్పీ వరకు పురుషోత్తం సుదీర్ఘ పోలీస్ ప్రస్థానం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓగా విధులు నిర్వహిస్తున్న కె. పురుషోత్తం డీఎస్పీగా పదోన్నతి పొందారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 35 మంది ఇన్‌స్పెక్టర్లకు డీఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీ జోన్ 1 పరిధిలో 20 మందికి, మల్టీ జోన్ 2 పరిధిలో 15 మందికి ఈ పదోన్నతులు లభించాయి. పురుషోత్తం 2002లో ఎస్సై గా బెజ్జూర్‌లో తన



మొదటి పోస్టింగ్ ప్రారంభించి, 2012లో సిఐగా పదోన్నతి పొంది బైంసాలో విధులు నిర్వహించారు. అనంతరం 2014లో కాజీపేట, 2017లో నిర్మల్ రూరల్ సిఐగా పనిచేశారు. ఆ తర్వాత ఆదిలాబాద్ సిఐగా, నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ సిఐగా సేవలందించారు. 2025 నుండి పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్.హెచ్.ఓగా కొనసాగుతూ ఇప్పుడు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టనున్నారు. పురుషోత్తంకు పదోన్నతి లభించడం పట్ల పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఆయిల్ ఫామ్ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె.లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె.లత పేర్కొన్నారు.. ఈ సందర్భంగా లత మాట్లాడుతూఈ నెల 29న "వార్త" దినపత్రికలో ప్రచురితమైన "ఆయిల్ పామ్ రైతులలో ఆందోళన" అనే వార్తపై స్పందించిన ఆమె, క్షేత్రస్థాయి పరిస్థితులను వివరిస్తూ బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 202223 సంవత్సరంలో ఆయిల్ పామ్ విస్తరణ పథకం చేపట్టామని,30 నెలల పైబడిన తోటల్లో ఫలదీకరణ నిమిత్తం కీటకాలను సైతం విడుదల చేసినట్లు తెలిపారు.గత నెల మార్చి 24 నుండి ఉద్యాన శాఖ,లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గెలల కోత ప్రారంభమైందని ఆమె పేర్కొన్నారు.1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం రైతు పండించిన ప్రతి గెలను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే జిల్లాకు కేటాయించిన కంపెనీ కొనుగోలు చేస్తుందని,ఆ సొమ్ము నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని భరోసా ఇచ్చారు.ఇప్పటివరకు జగిత్యాల జిల్లాలో 22 మంది రైతుల నుండి 17.275 మెట్రిక్ టన్నుల గెలలను కొనుగోలు చేసి, 3,92,335 రూపాయల నగదును వారి ఖాతాల్లో జమ చేసినట్లు గణాంకాలతో వివరించారు.లోహియా కంపెనీ జనరల్ మేనేజర్ మురళీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉత్పత్తి తక్కువగా ఉన్నందున రైతుల తోటల వద్దకే వెళ్లి గెలలను సేకరిస్తున్నామని,జూన్,జూలై నెలల్లో దిగుబడి పెరిగిన తర్వాత నిర్ణీత ప్రాంతాల్లో కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. జిల్లాలోని నలుగురు ఉద్యాన అధికారులు, ఆరుగురు విస్తరణ అధికారులు 12 మంది కంపెనీ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎరువులు,పురుగుల మందుల వాడకంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారని అధికారులు తెలిపారు.ప్రతి మండలానికి ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి విజయగాథలు,సస్యరక్షణ చర్యలను రైతులకు చేరవేస్తున్నట్లు పేర్కొన్నారు.రైతులు నలుపు రంగులో ఉండే అపరిపక్వ గెలలను కాకుండా, పక్వానికి వచ్చిన నారింజ రంగు గెలలను కోసి అధిక ఆదాయం పొందాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

## మహిళలు, పిల్లల భద్రతపై భరోసా సెంటర్ సిబ్బంది విస్తృత అవగాహన కార్యక్రమం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, మహిళలు , పిల్లల భద్రతతో పాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ సిబ్బంది విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో పనిచేస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని, పని ప్రదేశాలలో ఎదురయ్యే లైంగిక వేధింపులపై చట్టపరమైన రక్షణలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే తక్షణ చర్యలపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా, లైంగిక వేధింపులకు గురైన సందర్భంలో మహిళలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, ఇందుకు అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, భరోసా సెంటర్ సేవలు, పోలీస్ శాఖ అందిస్తున్న సహాయ వ్యవస్థల గురించి స్పష్టంగా తెలియజేశారు.అలాగే, చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణలో భాగంగా, పి ఓ సి ఎస్ ఓ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు. పిల్లలపై ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు బాధ్యులు స్పందించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు.ఈ సందర్భంగా భరోసా సెంటర్ సిబ్బంది, మహిళలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు రావాలని, ఎలాంటి సమస్య వచ్చినా భరోసా సెంటర్ మరియు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.

# ఇక నుండి ఆన్లైన్లో ట్రక్ షీట్లు

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకత

రైతుకు నష్టం జరగకుండా చర్యలు

మంథని ప్రభాతవార్త :



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు చేసే రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా సెంటర్ ఇన్చార్జిలు చేతివాటం ప్రదర్శించకుండా ప్రభుత్వం ఆన్లైన్ ద్వారా ట్రక్ షీట్లను మిల్లుల కేటాయింపులను చేపట్టడంతో ఈసారి ప్రభుత్వ పారదర్శకత తో రైతుకు న్యాయం జరుగుతుంది. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు మాన్యువల్ గా ట్రక్ షీట్లను ఇవ్వటంతో మిల్లుల యజమానుల తో కుమ్మక్కై ఇష్టం వచ్చినట్లు ధాన్యాన్ని తరలించారు. దీనివల్ల రైతుకు అనేక విధాలుగా నష్టం వాటిల్లింది. ఈసారి ప్రభుత్వం రైతు పక్షంగా ఆలోచన చేసి పూర్తి స్థాయిలో పారదర్శకంగా ఉండే విధంగా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని లారీల్లో నింపిన తర్వాత ఆన్లైన్ ద్వారా ట్రక్ షీట్ ను ఇవ్వటంతో ఆ ధాన్యాన్ని ఏ రైస్ మిల్ కు కేటాయించారు అప్పుడే తెలుస్తుంది. దీనితో ముందస్తుగా సెంటర్ ఇన్చార్జిలు మిల్లు యజమానులతో కుమ్మక్కయ్యే అవకాశం లేకుండా పోయింది. అదేవిధంగా లారీ ధాన్యంతో ఎక్కడికి వెళుతుంది ఏ మిల్లుకు వెళ్తుంది లారీ కి కేటాయించిన మిల్లుకు వెళ్తుందా లేదా అనేది ఆన్లైన్ ద్వారా ట్రాక్ చేసే అవకాశం ఉంటుంది. దీనితో గతంలో మిల్లు యజమానులు సెంటర్ ఇన్చార్జీలు చేస్తున్న అక్రమాలకు తెరపడినట్లు అయింది. ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని లోడ్ చేసుకుని వెళ్లే ప్రతి వాహనానికి జిపిఎస్ పరికరాన్ని అమర్చటం ద్వారా మానిటరింగ్ చేసే అవకాశం ఉండటంతో అవినీతికి పాల్పడే అవకాశం లేకుండా పోయింది. గతంలో కొనుగోలు కేంద్రాల నుండి వెళ్లే లారీలకు జిపిఎస్ లేకపోవడంతో లారీలు తమ ఇష్టా రీతిలో వారికి అనుకూలమైన మిల్లులకు తరలి వెళ్లేవి. అదేవిధంగా ట్రక్కు షీట్లు సకాలంలో సెంటర్ నిర్వాహకులు ఇవ్వకపోవడంతో ధాన్యాన్ని మిల్లుల యజమానులు దింపుకోవటానికి నిరాకరించటం తో పాటు రైస్ మిల్ యజమానులు చెప్పినంత కటింగ్ ధాన్యాన్ని రైతు అంగీకరిస్తే మిల్లులో ధాన్యాన్ని దింపుకునేవారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న పారదర్శకత ద్వారా రైతుకు ఒక్క గింజ కూడా నష్టం వాటిల్లకుండా నేరుగా కేటాయించిన మిల్లుకే జిపిఎస్ ద్వారా వాహనాలు చేరుకునే అవకాశాలు ఉన్నాయి.

## రైతుకు నష్టం జరగకుండా పకడ్బందీ చర్యలు

సీఈవో మామిడాల అశోక్

సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయలు చేసిన రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం పూర్తిగా పారదర్శకత తో కొనుగోలు చేస్తున్నామని సహకార సంఘం సీఈఓ మామిడాల అశోక్ తెలిపారు. ఈసారి కొనుగోలు కేంద్రాల్లో ఆన్లైన్ ద్వారా ట్రక్ షీట్లను మిల్లుల కేటాయింపులను చేయడం జరిగిందని దీనితో రైతుకు ఎలాంటి నష్టం జరగదని ఆయన తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని క్రిష్ణ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 29:

పదవ తరగతి ఫలితాల్లో స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని కోరం కున్నత్ క్రిష్ణ 589 మార్కులు సాధించి ములుగు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలో కష్టపడి చదివి అద్బుత ఫలితం సాధించి మొదటి స్థానంలో విజయకేతనం ఎగురవేయడంతో క్రిష్ణ ను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పలువురు గ్రామస్తులు క్రిష్ణ కు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలో ములుగు జిల్లా మొదటి స్థానం రావడం అందులో ఏటూర్ నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని క్రిష్ణ, జిల్లా టాపర్ గ నిలవడం చాలా సంతోషమని తెలిపారు . ఏటూర్ నాగారం మండలంలో మొత్తం 440 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఫెయిల్ అయినారని, మిగతా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.

# టిజిజిడిఎ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ ఎన్. కుమార్ గౌడ్ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వేదికగా బుధవారం నిర్వహించిన తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టిజిజిడిఎ) జిల్లా అధ్యక్ష పదవి ఎన్నికల్లో డాక్టర్ ఎన్. కుమార్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ పోలింగ్ ప్రక్రియలో టీవీవీపీ, డీఎంఈ, డీపీహెచ్ విభాగాలకు చెందిన వైద్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో డాక్టర్ డి. రాజు, డాక్టర్ ఎన్. కుమార్ గౌడ్ పోటీ పడగా, మొత్తం 65 ఓట్లు పోలయ్యాయి. అనంతరం చేపట్టిన ఓట్ల లెక్కింపులో డాక్టర్ ఎన్. కుమార్ గౌడ్ తన సమీప ప్రత్యర్థిపై 21 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి, టిజిజిడిఎ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్గా వ్యవహరించిన డాక్టర్ కంది శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటిస్తూ, ప్రక్రియ అంతా ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ఈ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించి, విజయవంతం కావడానికి సహకరించిన పెద్దపల్లి డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్కు రిటర్నింగ్ ఆఫీసర్ ప్రత్యేక కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యుల సమస్యల పరిష్కారానికి మరియు అసోసియేషన్ బలోపేతానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కృషి చేయాలని పలువురు వైద్యులు ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ప్రభుత్వ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# పది ఫలితాల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం

98.5 శాతం ఉత్తీర్ణత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు ఎస్.ఎస్.సి 2026 పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 68 మంది ఉత్తీర్ణులై 98.5 శాతం ఫలితాలను నమోదు చేశారు.ఇందులో 16 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించడం విశేషం. 22 మంది 540 పైగా మార్కులు సాధించారు. శ్రీహర్ష అనే విద్యార్థి 578 మార్కులతో స్కూల్ టాప్ స్కోరర్గా నిలిచి ప్రతిభ చాటుకుంది. కె.సాయి నివేదిత (574), యు.సాహితీ(565), వై. పూర్విక (564), ఎన్.రక్షి త(563) మార్కులు సాధించారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బందిని ప్రిన్సిపాల్ మణిదీప్తి అభినందించారు.

# మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే పంట విక్రయం చేయాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులు తమ పంటను కనీస మద్దతు ధరపై విక్రయించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి, పోత్కపల్లి, రేగడిమద్దికుంట, ధర్మారం, జూలపల్లి తదితర ప్రాంతాల్లో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్ వెబ్సైట్లో పంట నమోదు చేసుకున్న రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ మొక్కజొన్న పంటను విక్రయించవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంటను కౌలుగా పండించిన రైతులు సంబంధిత ఏఈఓను సంప్రదించి, గ్రామ పంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవీకరించబడిన కౌలు ధృవీకరణ పత్రం, కౌలు ఒప్పంద పత్రం (అగ్రిమెంట్ బాండ్), ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను ఏఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత ఏఈఓలు కౌలు రైతులను ఆన్లైన్లో నిర్ధారిస్తారని తెలిపారు. తదుపరి, అదే పత్రాలను కొనుగోలు కేంద్రంలోని సెంటర్ ఇన్చార్జ్కు సమర్పించిన పక్షంలో మార్క్ఫెడ్ అనుమతి తీసుకుని కౌలు రైతులకు కూడా మొక్కజొన్న విక్రయానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.

# ఓదెలలో పదో తరగతి ఫలితాల్లో 99శాతం ఉత్తీర్ణత

మండల టాపర్ పోత్కపల్లి

ఓదెల,ప్రభాతవార్త: పదవ తరగతి ఫలితాలు విడుదల చేయగా ఓదెల మండలంలో ఈ రోజు విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 99 శాతం ఉత్తీర్ణత నమోదైంది మొత్తం 229 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 227 మంది ఉత్తీర్ణులై విజయాన్ని సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి వై. రమేష్ తెలిపారు మండల టాపర్లలో పొత్కపల్లి జెడ్పీహెచ్ఎస్కు చెందిన మేఘన 583 మార్కులతో ప్రథమ స్థానం, అదే పాఠశాలకి చెందిన ఉ. శ్రీ వల్లి 579 మార్కులతో ద్వితీయ స్థానం, కనగర్తి దాసరి పద్మా హన్మయ్య జెడ్పీహెచ్ఎస్కు చెందిన ఆర్. కళ్యాణి 572 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.కనగర్తి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందారు ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ రమేష్ అభినందించి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అలాగే పాఠశాల అధ్యాపక బృందం కృషిని ప్రశంసించారు.మండల వ్యాప్తంగా ఉన్నత ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయుల నిబద్ధత ప్రశంసనీయమని ఎంఈఓ రమేష్ పేర్కొన్నారు రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంపొందించుకుంటూ ఎక్కువ మొత్తంలో విద్యార్థులు పదవ తరగతిలో 500 కు పైబడి మార్కులు సాధించే దిశగా విద్యార్థులకు కృషి పట్టుదల కల్పించే దిశగా అధ్యాపక బృందం కృషి ఎంతో కీలకమని అన్నారు ఉత్తీర్ణులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధ్యాయుల కృషితో మెరుగైన ఫలితాలు

సర్పంచ్ గుండేటి దేవేందర్

ప్రధానోపాధ్యాయురాలు వి. అన్నపూర్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లా పరిషత్ గట్టేపల్లి పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారని గ్రామ సర్పంచ్ గుండేటి దేవేందర్, ప్రధానోపాధ్యాయురాలు వి. అన్నపూర్ణ తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు.మొత్తం 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 17 మంది ఉత్తీర్ణులై మంచి ఫలితాలు సాధించారు. కేశెట్టి మనోహర్ 531 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానం దక్కించుకోవడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని ప్రధానోపాధ్యాయురాలు, సర్పంచ్, ఉపాధ్యాయులు రవికుమార్, రవీందర్ రావు, రాజమల్లు, ప్రణయ్ శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించి అభినందించారు.భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని, పాఠశాల అభివృద్ధికి కృషి కొనసాగుతుందని వారు తెలిపారు.

# పట్టణ అభివృద్ధిపై పురపాలక సమావేశంలో కీలక నిర్ణయాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణ అభివృద్ధి దిశగా పురపాలక సంఘం కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధవారం ఉదయం పురపాలక కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో మొత్తం 29 అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు.పట్టణంలోని వివిధ వార్డుల్లో సీసీ డ్రెయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. మొదటి వార్డులో మహిళా సంఘ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించారు. పలు వార్డుల్లో తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని బోర్వెల్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.వీధి దీపాల సమస్యల పరిష్కారంపై సమావేశంలో పాల్గొన్న ఎన్పీడీసీఎల్ అధికారులకు సూచనలు ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ గృహ నిర్మాణాలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల విషయంలో సంబంధిత ఏఈకి తగు ఆదేశాలు జారీ చేసి, త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, వరప్రదీప్ ఊట్ల, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల తదితరులు, మున్సిపల్ అధికారులు, ఎన్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.



# రాజకీయ లబ్ధికోసం కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోం...

**వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ మార్పు చేయాలని మొదటిసారి స్పందించింది కాంగ్రెస్ పార్టీ..**

**సీనియర్ కాంగ్రెస్ నేత బాబు**

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*



వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు, డంపింగ్ యార్డ్ కు తేడా తెలియకుండా, హుజూరాబాద్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందమల్ల బాబు బుధవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి రాజకీయ లబ్ధి కోసం ఒక్కటై రాజకీయానికి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను వాడుకుంటున్నారని మండిపడ్డారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలలో రాజకీయంగా లబ్ధి పొందడం కొరకు బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీని బదనం చేయాలని చేస్తున్నారని, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటికి మార్చడానికి హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఎంతో కృషి చేస్తూ ఉన్నారనీ, ప్లాంటుని వేరే చోటికి మార్చడానికి ప్రయత్నం చేస్తూ ఉన్న కూడా మా పార్టీని బదనం చేస్తూ దిష్టిబొమ్మలు తగలబెట్టడం రాజకీయ అవివేకమని ఆయన ప్రతిపక్ష నేతలపై ధ్వజమెత్తారు. ఇలాంటి చర్యలు మానకపోతే రానున్న రోజుల్లో వారి దిష్టిబొమ్మలు కూడా కాంగ్రెస్ పార్టీ పక్షాన తగలబెట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ప్లాంట్ మార్పుకై మా బాధ్యత మేము నిర్వహిస్తు న్నామని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ బాధ్యత నెరవేర్చాలని కోరారు. కేంద్ర మంత్రిగా కరీంనగర్ ఎంపీగా ప్రజలకు అభివృద్ధి చేయాలని కోరారు. ప్రజలకు నష్టం జరిగే పని ఏది కూడా కాంగ్రెస్ పార్టీ చేయదనీ మరొక్కసారి ఆయన తెలిపారు.

# కమలాపూర్‌లో మొక్కజొన్న రైతుల ధర్నా:

**కంటతడి పెట్టిన మహిళా రైతు**

**10 రోజులైనా కొనుగోళ్లు షురూ కాలేదు:**

**హుజురాబాద్‌పర్కాల రోడ్డుపై ట్రాఫిక్ స్తంభన**

*కమలాపూర్: ప్రభాతవార్త.*

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో మొక్కజొన్న రైతుల ఆగ్రహం మంగళవారం రోడ్డెక్కింది. వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పది రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర నిరాశ, ఆవేదనకు లోనయ్యారు. పంటను కోసి కల్లాల్లో ఆరబెట్టి, అప్పు చేసి లారీల్లో కేంద్రానికి తీసుకొస్తే అధికారులు కొనేవారు లేక రోజుల తరబడి నిరీక్షి ంచాల్సి వస్తోందని రైతులు వాపోయారు. ఎండకు, వానకు పంట తడిసిపోతుందని, కిరాయిలు తడిసి మోపెడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సహనం కోల్పోయిన వందలాది మంది రైతులు హుజురాబాద్‌పర్కాల ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. “పంట కొనండి లేదంటే మా ఉసురు తగులుతుంది“ అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపైనే కూర్చున్నారు. ధర్నా కారణంగా దాదాపు గంటన్నర పాటు రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. ఆర్టీసీ బస్సులు, లారీలు, ప్రైవేటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న కమలాపూర్ ఎస్సై మధు తన సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. ఈ క్రమంలో ఓ మహిళా రైతు తీవ్ర భావోద్వేగానికి లోనైంది. తన కష్టాన్ని ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ఎస్సై మధు కాళ్లపై పడి బోరున విలపించింది. “అయ్యా, పది రోజుల నుంచి కేంద్రం చుట్టూ తిరుగుతున్నా. ఒక్క బస్తా కూడా కొనడం లేదు. అప్పులు చేసి పంట పండించినం. ఇప్పుడు ఈ పంట అమ్ముడు కాకపోతే మా బతుకులు ఏం కావాలి? మేము ఎవరికి చెప్పుకోవాలి?“ అంటూ ఆమె కన్నీటి పర్యంతమైంది. ఆ మహిళ ఆవేదన చూసి అక్కడున్న రైతులు, పోలీసులు సైతం చలించిపోయారు. ఆ కన్నీళ్లు రైతుల దీనస్థితికి అద్దం పట్టాయి. అనంతరం ఎస్సై మధు రైతులకు నచ్చజెప్పారు. “మీ సమస్యను మేము అర్థం చేసుకున్నాం. వెంటనే మార్కెటింగ్ అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కొనుగోళ్లు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటాం. దయచేసి రోడ్డును ఖాళీ చేయండి“ అని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించి ధర్నా విరమించారు. కేవలం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే సరిపోదని, నిర్ణీత సమయంలో గన్నీ బ్యాగులు, రవాణా సౌకర్యం కల్పించి కొనుగోళ్లు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారుల పాలై అన్నదాతకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన వ్యవసాయ వ్యవస్థలోని లోపాలను మరోసారి కళ్లకు కట్టింది.



# కమలాపూర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు

**మూడు రోజుల పండుగకు పోటెత్తిన భక్తజనం:**

**దళితవాడ బోనంతో ప్రారంభం**

*కమలాపూర్: ప్రభాతవార్త.*

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలతో గ్రామమంతా పండుగ శోభ సంతరించుకుంది. ప్రతి ఇంటి నుంచి మహిళలు సంప్రదాయ పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ వేడుకల్లో దళితవాడ నుంచి వచ్చే బోనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామ సంప్రదాయం ప్రకారం దళిత కుటుంబం సమర్పించిన బోనాన్ని అమ్మవారికి ముందుగా సమర్పించిన తర్వాతే గౌడ కులస్తులు, ఇతర భక్తులు తమ బోనాలను అర్పించారు. సామాజిక సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ ఆచారం తరతరాలుగా కొనసాగుతోంది. గౌడ సంఘం అధ్యక్షుడు మేడిపల్లి రాంబాబు గౌడ్ ఘటంకుండ బోనం ఎత్తుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఊరేగింపు గ్రామ వీధుల గుండా డీజే సౌండ్స్, శివసత్తుల ముత్యాల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో కోలాహలంగా సాగింది. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన ఎల్లమ్మ ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయంలో అమ్మవారిని పసుపు, కుంకుమలతో శోభాయమానంగా అలంకరించారు. విగ్రహం ముందు పెద్దపట్నం వేసి పంబల అర్చకులు సంప్రదాయ నృత్యాలు చేయగా, భక్తులు భక్తి పారవశ్యంలో మునిగితేలారు. అనంతరం మొక్కులు ఉన్నవారు గొర్రెలను గావుపట్టి, గుడలు, నైవేద్యాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. గ్రామ పొలిమేరల్లో కొలువైన మహిళా శక్తి దేవతలకు సైతం మొక్కులు చెల్లించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ బోనాల ఉత్సవాలను తిలకించేందుకు కమలాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. దీపాలు వెలిగించి, బోనం ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదక్షి ణలు చేస్తూ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పబ్బు సతీష్ గౌడ్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు పెరుమల్ల గోపాల్ గౌడ్, కోశాధికారి కునూరు రవి గౌడ్, డైరెక్టర్లు జక్కు రాజు గౌడ్, పరకాల రవీందర్ గౌడ్, పబ్బు ఓదల్ గౌడ్, పెరుమల్ల రాజు గౌడ్, పబ్బు బిక్షపతి గౌడ్, జేరిపోతు లక్ష్మణ్ గౌడ్, నాయకులు బాలసాని రమేష్ గౌడ్, పెరుమాండ్ల పరుశరాములు గౌడ్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





# మృతుడి కుటుంబానికి మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు ఆర్థిక చేయూత.....

**రూ35 వేలు ఆర్థిక సహాయం...**

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట పట్టణానికి చెందిన కుసుమ శ్రీనివాస్ మొబైల్ షాప్



నడుపుతూ జీవనం సాగిస్తుండేవాడు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ మృతిచెందాడు. జమ్మికుంట పట్టణానికి చెందిన మొబైల్ షాప్ ల యూనియన్ సభ్యులందరు కలిసి శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ముప్పై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. తమకు ఆర్థికంగా సహకారాన్ని అందించిన మొబైల్ షాప్ యూనియన్ వారికి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ఆరోగ్య విద్యా బోధకులు మోహన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య విద్యా బోధకులు అడిదెల మోహన్ రెడ్డి రేపటితో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా బుధవారం జమ్మికుంట పట్టణంలోని బి



ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆరోగ్య విద్య బోధకులు అడిదెల మోహన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ హాజరై పదవి విరమణ పొందుతున్న అడిదెల మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించిన మోహన్ రెడ్డి క్రమశిక్షణకు, నిబద్ధతకు, నీతి, నిజాయితీ కిమారుపేరు అని అందరికీ మార్గ నిర్దేశకుడు అని ఇటువంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనజవేరియా వైద్యాధికారులు డాక్టర్ వరుణ డాక్టర్ తులసీదాస్ డాక్టర్ చందన, డిప్యూటీ డెమో దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేషన్ పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బైక్ షో రూము ను ప్రారంభించిన....ఎమ్మెల్యే.

*వీణ వంక, ప్రభాత వార్త:*

వీణ వంక మండలం రెడ్డి పల్లి గ్రామంలో బుధవారం ఆమీటి కంపెనీ కి చెందిన మినీ ఎలెక్ట్రిక్ బైక్ షో రూము ను అదే గ్రామానికి చెందిన నిర్వాహకుడు కట్కోజు సంపత్ ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై కంపెనీ ప్రతినిధి ఎడ్ల ఉప్పల్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతిని దులు, గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నేతలు పోతుల సురేష్,, కంపెనీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా ఎస్ఎస్‌సి టాపర్‌గా అనిరుధ్.. 592
# కాకతీయ విద్యాసంస్థల కృషి ఫలించింది..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
నాటి నుండి నేటి వరకు కరీంనగర్ జిల్లా పరిధిలో గత 32 సంవత్సరాలుగా పదోవ తరగతి పరీక్ష ఫలితాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకుని నిర్దిష్టమైన ప్రణాళికలతో ఆసక్తి కలిగిన విద్యార్థులతో తల్లిదండ్రుల సహకారమే చేయుతగా ఉపాధ్యాయులు నిరంతరం చేసిన కృషి మరోమారు కరీంనగర్ జిల్లా చరిత్రలోనే ఏనాడు వెనుకడుగు వేయకుండా అదే తనదైన శైలిలో ప్రత్యేక ముద్ర వేసుకున్న జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థలలో బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎస్ఎస్‌సి ఫలితాలలో కరీంనగర్ జిల్లాస్థాయిలోనే 592/600 మార్కులు సాధించిన సంస్థగా జమ్మికుంట కాకతీయ పాఠశాల విద్యాశిఖరంపై మరోమారు తన విజయకేతనం ఎగరవేసింది. ఈ పాఠశాలలో చిన్ననాటి నుండి ఆంగ్లమీడియంలో విద్యనభ్యసించిన చింతల అనిరుధ్ 600మార్కులకు గాను 592మార్కులు సాధించి కరీంనగర్ జిల్లా ఎస్ఎస్‌సి ఫలితాలలో టాపర్‌గా నిలిచాడు. ఇదే పాఠశాలకు చెందిన నాగపురి సిరిచందన 589మార్కులు సాధించగా, మరో విద్యార్థిని హాప్సా ఖైనత్ 587మార్కులు, పెద్దోజు శ్రీనిత 585మార్కులు, యాంసాని సాత్విక్ 583 మార్కులు, సంకీస బింధుహాసిని 582మార్కులు, పల్లె అభినయ 581మార్కులు, పింగిలి వికాస్ వర్ధన్‌రెడ్డి 581మార్కులు సాధించి అటు కరీంనగర్ జిల్లాలోను, హుజురాబాద్ డివిజన్ పరిధిలోను కాకతీయ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు మరోమారు రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా పేరును ప్రతిబింబపజేయడం



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంత అరుదైన మార్కులు సాధించడం పట్ల మేధావులు, విద్యావంతులు పాఠశాల విద్యాసంస్థల అధినేత ఆవిర్నేని సుధాకర్‌రావు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏనాడైన విద్యార్థులకు చదువుకు అనుకూలమైన పరిస్థితులను కల్పించి వారిని ప్రోత్సహించి తల్లిదండ్రుల సహకారంతో ఉపాధ్యాయుల కృషితో విద్యార్థులు ఇష్టంతో కూడిన ప్రణాళికబద్ధమైన చదువులు ఉన్నత ఫలితాలను ఇవ్వడం మరోమారు ఋజువు చేసిందని సుధాకర్‌రావు అన్నారు. గత 32సంవత్సరాలుగా అదే కృషిని, అదే పట్టుదలతో విద్యార్థులను ఉన్నతస్థాయికి తీర్చిదిద్దుతున్నామని మార్కులు ఒకటే కొలబద్ద కాదని, తమ వద్ద చదివిన విద్యార్థులు ఐఏఎస్‌లుగా, ఐపిఎస్, ఐఎఫ్ఎస్, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, విదేశాలలో ఉన్నతస్థాయిలలో వారు నిలవడం సమాజ శ్రేయస్సుకు కృషి చేయడం తమకు సంతృప్తినిస్తుందని సంస్థ అధినేత సుధాకర్‌రావు సంతోషం వ్యక్తం చేసారు. జమ్మికుంటకు రాష్ట్రస్థాయి రావడం పట్ల కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), మండల విద్యాధికారిని మంతెన హేమలతలతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసారు.

# మక్కల దిగుమతిలో రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి.....

## మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:
మార్క్ఫెడ్ అధికారులు రైతుల మక్కలను దిగుమతి చేసుకోవడానికి ఒకటి, రెండు రోజులు సమయం పడుతుందని రైతులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించవద్దని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ అన్నారు. మార్క్ఫెడ్ అధికారులు రైతులకు ఇబ్బంది లేకుండా వీలైనంత త్వరలో



మక్కలను దిగుమతి చేసుకోవాలని, అదేవిధంగా ఎక్కువ మొత్తంలో గోదాములు కేటాయించాలని అధికారులను కోరారు. మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యామ్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వం మార్క్ఫెడ్ నుండి క్వింటాల్ కు 2400 రూపాయల చొప్పున రైతుల వద్ద నుండి మక్కలను కొనుగోలు చేయడం జరుగుతుంది. కానీ రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన మక్కలను జమ్మికుంట, హుజురాబాద్ పట్టణంలో మక్కల నిల్వ చేసే గోదాములు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మార్క్ఫెడ్ అధికారులు వాటిని సకాలంలో దిగుమతి చేసుకోకపోవడం మూలంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా రైతులు నుండి కాకుండా, హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన రైతుల మక్కలను కూడా జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలు గోదాములను కేటాయించడం జరిగిందని వారు గుర్తు చేశారు.

# కన్నుల పండుగగా.. సంతోషిమాత ఆలయంలో..
# 13వ వార్షికోత్సవాలు... హాజరైన చైర్మన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
ముక్కోటి దేవలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న జమ్మికుంట పట్టణంలోని ఆలయాలలో ప్రతినిత్యం ఏదో ఒక ఆలయంలో వార్షికోత్సవాలు, పర్వదినాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగానే బుధవారం పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్‌లో కోటి రూపాయలతో నిర్మించిన శ్రీ సంతోషిమాత ఆలయంలో త్రయోదశ (13వ) వార్షికోత్సవ పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన పూజరులు బ్రహ్మశ్రీ రేవూరి వసంత్ శర్మ, బ్రహ్మశ్రీ రేవూరి రతన్ శర్మల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద రాజు, ఆయన పాలకవర్గ సభ్యులు అశేషంగా తరలివచ్చిన భక్తుల మధ్యన కన్నుల పండుగగా వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. లక్ష్మీగణపతి, సహస్ర మహాలక్ష్మి యాగం, సంతోషిమాత మూలమంత్ర ఆవహణం, పూర్ణాహుతి, అమ్మవారికి ప్రత్యేక కళశాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మేనేజర్ జి రాజిరెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ దిలీప్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదం జమ్మికుంట పట్టణ ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆయన ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు జడల భాస్కర్, చంద శివకుమార్, రామారావులతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# వీణవంక మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు...

## మండల విద్యాధికారి

వీణ వంక,ప్రభాత వార్త:
వీణవంక మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనట్లు మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి బుధవారం తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ నియోజక వర్గాల



వారీగా మంజూరు లో భాగంగా మంజూరైనట్లు ఆమె వివరించింది .మంజూరైన ఈ స్కూల్ ను వీణ వంక మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుకు ప్రతి పాదనలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా బుధం వారం భువనగిరి జిల్లాలోని అరుట్లలోని పబ్లిక్ స్కూల్ ను. సందర్శించుటకు వీణ వంక ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి వెళ్ళినట్లు పేర్కొంది.

# ప్రభుత్వ పాఠశాలల్లో వెల్లి విరిసిన విద్యాకుసుమాలు..

### ॥ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత.. 575 అత్యధిక మార్కులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండున్నర సంవత్సరాలుగా విద్యశాఖపై పెడుతున్న ప్రత్యేక దృష్టితో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు, మైనార్టీ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రత్యేక చొరవతో ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తక్కువ కాకుండా పోటాపోటిగా పోటిపడి, అత్యధికంగా బాలికల గురుకుల పాఠశాల 575మార్కులు సాధించగా, జెడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాలలో 557మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. జమ్మికుంట మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు జెడ్పిహెచ్ఎస్ జమ్మికుంట ఉర్దూమీడియం, జెడ్పిహెచ్ఎస్ మడిపల్లి, జెడ్పిహెచ్ఎస్ తనుగుల, జెడ్పిహెచ్ఎస్ వావిలాల, కస్తూరి బాయ్ పాఠశాల, సోషల్ వెల్ఫేర్ బాలుర పాఠశాల, మైనార్టీ పాఠశాల, హుజురాబాద్ మండలంలో సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, ఇల్లందకుంట మండలంలో మోడల్ స్కూల్ టేకుర్తి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల, కస్తూరి బాయ్ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మిగత ప్రభుత్వ పాఠశాలల్లో 80శాతం నుండి 90శాతం పైగా ఉత్తీర్ణత సాధించన పాఠశాలలు ఉన్నాయి. జమ్మికుంట, ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత ఫలితాలు రావడం పట్ల మండల విద్యాధికారి మంతెన హేమలత పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యావేత్తలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ యేడు అధిక శాతం ఉత్తీర్ణత సాధించి వెల్లివిరిసిన ఈ విద్య కుసుమాలను పలువురు అభినందించారు.



# స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంకే లక్ష్యం

## కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:
నగర పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరిచి స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో ఉత్తమ ర్యాంకు సాధించాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కరీంనగర్ కళాభారతిలో పారిశుధ్య విభాగం సూపర్‌వైజర్లు, ఎస్సైలు, జవానులు, వార్డు ఆఫీసర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మెప్మా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన మార్కులు సాధించేందుకు నగరవ్యాప్తంగా చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. 100 శాతం చెత్త వర్గీకరణ,హోం కంపోస్టింగ్, డోర్ టు డోర్ వ్యర్థాల సేకరణ, డీఆర్సీసీ, ఆర్ఆర్ఆర్ కేంద్రాల నిర్వహణ, ఎస్టీపీ పర్యవేక్షణ, పబ్లిక్ టాయిలెట్ల సంరక్షణ, సిటిజన్ ఫీడ్‌బ్యాక్ సేకరణ వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో కార్పొరేటర్ల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులను భాగస్వాములను చేసి స్వచ్ఛతపై చైతన్యం కల్పించాలని తెలిపారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే జరిమానాలు విధించాలని, ట్రాక్టర్లకు టార్పాలిన్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయడం,సీఅండ్ డీ వ్యర్థాలు రోడ్లపై లేకుండా చూడటం,ప్రజా మరుగుదొడ్లను సక్రమంగా నిర్వహించడం వంటి పనులను వేగవంతం చేయాలన్నారు. నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని సూచించారు.సమావేశంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ వేణు, ఎస్ఈ రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని బిజెపి ఆందోళన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డును రద్దు చేయాలని బుధవారం బిజెపి నాయకులు హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వం బలవంతన డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని చూడడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పారుపల్లి కొండాల్ రెడ్డి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, నర్ర శ్రీనివాస్ రెడ్డి, నరెడ్ల చైతన్య రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, గంగిశెట్టి ప్రభాకర్, గంగిశెట్టి రాజు, పైళ్ళ వెంకట్ రెడ్డి, నల్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

